RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 07 పేజీలు: 08 శనివారం 21 జూన్ 2025

# బనకచర్లపై చర్చలకు సిద్ధం

ప్రజా గొంతుక డెస్క్ బనకచర్ల ప్రాజెక్ట్‌పై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుతో చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.ఎవరితోనూ తాము వివాదం కోరుకోవడం లేదని.. ఎవరికోసమో తెలంగాణ హక్కులు వదులుకోమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కృష్ణాజిల్లాలో 500 టీఎంసీలకు బ్లాంకెట్ ఎన్ఓసీకి తాను అడిగినందుకు మాజీ మంత్రి హరీష్‌రావు తప్పుపడుతున్నారని.. ఆయన వాదనలో పస లేదని చెప్పారు. 2023లో కేంద్రానికి హరీష్‌రావు రాసిన లేఖలో కేవలం 405 టీఎంసీలు మాత్రమే తెలంగాణకు అడిగారని గుర్తుచేశారు. తెలంగాణలో తమ ప్రాజెక్ట్‌లు పూర్తయి, పూర్తిస్థాయిలో నీటిని వినియోగించుకున్న తర్వాతే ఆంధ్రప్రదేశ్ వారి ప్రాజెక్ట్‌ల గురించి ఆలోచించాలని కోరారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.




## ఏడు ఎకరాల దాకా రైతు భరోసా

రైతు భరోసా 905.89 కోట్లు విడుదల



ప్రజా గొంతుక డెస్క్ 9 రోజుల్లో వానాకాలం రైతుభరోసా సహాయానికి పూర్తి నిధులు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వరుసగా 5 వ రోజు 7 ఎకరాల వరకు రైతుభరోసా నిధులను విడుదల చేసినట్టు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.క్రమంలో శుక్రవారం మరో 905.89 కోట్లు రైతుభరోసా కోసం విడుదల చేసినట్లు చెప్పుకొచ్చారు. దీని ద్వారా 2.64 లక్షల మంది రైతులు లబ్ధి పొందారని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. కేవలం 5 రోజుల లోనే 7310.59 కోట్లు విడుదల చేసామని...ఇప్పటివరకు 65.12 లక్షల మంది రైతులు రైతు భరోసా సహాయాన్ని అందుకున్నారని తెలిపారు. ఎకరాలతో సంబంధం లేకుండా మిగిలిన రైతులకు కూడా రైతుభరోసా సహాయని అందచేస్తామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.




## కార్పొరేట్ సంస్థలు తెలంగాణకుతరలిరావాలి

ప్రజా గొంతుక డెస్క్ కార్పొరేట్ సంస్థలు తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎసఆర్) నిధులను ఖర్చు పెట్టడానికి తెలంగాణ రాష్ట్రం సరైన వేదిక అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు.దేశవ్యాప్తంగా ఉన్న కార్పొరేట్ సంస్థలు తమ సీఎసఆర్ నిధులను తెలంగాణలో ఖర్చు చేయాలని పిలుపునిచ్చారు

## కోర్టు తీర్పు తర్వాతే స్థానిక ఎన్నికలు


ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల పై తెలంగాణ పీసీసీ చీఫ్ క్లారిటీ ఇచ్చారు.హైకోర్టు పరిధిలో ఉన్న బీసీ రిజర్వేషన్ ఆశంలో న్యాయస్థానం స్పష్టత వచ్చాకే తెలంగాణలో స్థానిక ఎన్నికలు జరుగుతాయని స్పష్టం చేశారు. కోర్టు పరిధిలో ఉన్న అంశంపై పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిఏకపక్షంగా ప్రకటన చేయడం సరికాదని సూచించానన్నారు. అయితే లోకల్ బాడీ ఎలెక్షన్ కోసం కార్యకర్తలను సిద్ధం చేయడం కోసం, వారిలో ఉత్సాహం నింపడం కోసమే పొంగులేటి ఆ వ్యాఖ్యలు చేసినట్టు వివరణ ఇచ్చారని పీసీసీ చీఫ్ వెల్లడించారు.




## వాళ్లకెందుకు నీళ్లు ఇవ్వాలి?

### సీఎం ఒమర్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్యలు

ప్రజా గొంతుక డెస్క్ అదనపు మిగులు జలాలను ఇతర రాష్ట్రాలకు మళ్లించడాన్ని జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా వ్యతిరేకించారు.నీటి ప్రతిపాదనను నేను అంగీకరించను. ముందు మా అవసరాలకు నీటిని వినియోగించుకోనివ్వండి. ఏళ్లపాటు మమ్మల్ని ఏడిపించారు. మరి మేమెందుకు ఇవ్వాలి?" అని ఒమర్ అబ్దుల్లా ఖరాఖండిగా తేల్చి చెప్పారు.



## 'రప్పా.. రప్పా' కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన పవన్

ప్రజా గొంతుక డెస్క్ సినిమా నటుడిగా తనకున్న అనుభవాన్ని రంగరించి మరీ పవన్ జగన్ కు వార్నింగ్ ఇవ్వడం గమనార్హం. అప్రజాస్వామిక ధోరణిలో మాట్లాడేవారిని ప్రజలు ఓ కంట కనిపెట్టాల్సి ఉందని పవన్ అన్నారు. ?అసాంఘిక శక్తులపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని కూడా పవన్ గుర్తు చేశారు. సినిమాలో చెప్పే డైలాగులు సినిమా హాలు వరకూ బాగుంటాయన్న పవన్.. వాటిని ఆచరణలో పెడతాము, ఆ డైలాగులకు అనుగుణంగా ప్రవర్తిస్తాము అంటే ప్రజాస్వామ్యంలో సాధ్యం కాదని వ్యాఖ్యానించారు. ఎవరైనా చట్టం, నియమ నిబంధనలను పాటించాల్సిందేనన్న పవన్.. ప్రజల్లో భయాందోళనలు రేకెత్తించే అసాంఘిక శక్తులపై కఠినంగా వ్యవహరించాలని పోలీసులకు ప్రభుత్వం ఇప్పటికే దిశానిర్దేశం చేసిందని తెలిపారు.



## యోగాంధ్ర వేడుకలకు సర్వం సిద్ధం..


ప్రజా గొంతుక డెస్క్ కూటమి ప్రభుత్వం 'యోగాంధ్ర' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ( జూన్ 21, 2025 )న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖపట్నంలో ఘనంగా వేడుకలను జరపనున్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 21 జూన్ 2025

# మంద కృష్ణ మాదిగ ప్రజానాయకుడు


మందకృష్ణ మాదిగ కి పద్మశ్రీ రావడం సంతోషకరం: గుత్తికొండ కిరణ్, నాయకులు బొడ్డు వెంకన్న
ప్రజా గొంతుక ప్రతినిధి/మేడిపల్లి మండలంబీ ,జూన్ 20



మాదిగల హక్కుల కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థను స్థాపించి, 30 ఏళ్ల పాటు సుదీర్ఘ పోరాటం చేసి ఎస్సి విభజన చట్టాన్ని సాధించిన మందకృష్ణ మాదిగ అసలైన ప్రజా నాయకుడని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు కొనియాడారు. మంద కృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు అందుకున్న నేపథ్యంలో శు క్రవారంనగరంలోని నాగోల్ శుభం ఫంక్షన్ హాల్ లో పౌర సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఓవైపు ఎస్సీ రిజర్వేషన్ల విభజన కోసం పోరాడుతూనే, మరోవైపు బీసీలు బడుగు బలహీన వర్గాల కోసం ఎనలేని పోరాటాలు చేశారని, దివ్యాంగుల కోసం వారికి ప్రభుత్వ పథకాలు అందించడం కోసం నిరంతరం పోరాటం చేశారని కొనియాడారు. దివ్యాంగులకు ఎటువంటి కష్టాలు ఎదురైన తానున్నానని ముందు నిలబడి పెద్దదిక్కుగా నిలవడం సంతోషకరమన్నారు. భవిష్యత్తులో మందకృష్ణ మాదిగ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి చరిత్రలో నిలిచిపోవడం ఖాయమని వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు భరోసా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వికలాంగుల హక్కుల రాష్ట్ర సమితి అధ్యక్షుడు గుత్తికొండ కిరణ్, నాయకులు బొడ్డు వెంకన్న, జగన్, నాగరాజు, యశోద, ఉమారాణి, కళాజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ మడికొండ మెయిన్ రోడ్డు అండర్ బ్రిడ్జ్ వద్ద నిత్యం ప్రమాదాలు

జూన్ 20 (ప్రజా గొంతుక న్యూస్) స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:





కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన 163 జాతీయ రహదారి అండర్ బ్రిడ్జి వద్ద ధర్మసాగర్ నుండి మడికొండ ఇరువైపులా నుండి వచ్చే వాహనాలకు మడికొండ నుండి కారు వస్తుండగా ఎల్కుర్తి సర్వీస్ రోడ్డు నుండి బైక్ రాయల్ ఎన్ఫీల్డ్ రెండు వాహనాలు గుద్దుకోవడం జరిగినది కారు అక్కడినుండి తప్పించుకొని పారిపోవడం జరిగినది బైక్ మీద ఉన్న వారికి స్వల్ప గాయాలు తగిలినవి ఇలాంటి ప్రమాదాలు తరచు జరుగుతున్నాయి చాలామంది ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు ప్రమాదాలు జరగకుండా టేకులగూడెం సర్వీస్ రోడ్డు నుండి వచ్చే వాహనాలకు స్పీడ్ బ్రేకర్ బ్యారిగెట్స్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి రహదారికి ఎదురుగా కుంభాకార అద్దం ఏర్పాటు చేయాలి అదేవిధంగా ఏలకుర్తి సర్వీస్ రోడ్డు నుండి వచ్చే వాహనాలకు కూడా స్పీడ్ బ్రేకర్ మరియు బ్యారిగేట్స్ కుంభాకార అద్దం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చు కాబట్టి ప్రభుత్వ అధికారులు పరిష్కరించాలని ప్రజలు వాహనదారులు కోరుకుంటున్నారు

# సైబర్ నేరాలు పట్ల ప్రజలకు అవగాహన సదస్సు.

శివంపేట ఎస్సై మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో,
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 20:



మెదక్ జిల్లా.శివంపేట మండల ఎస్సై మధుకర్ రెడ్డి సైబర్ క్రైమ్ అవేర్నెస్ పోస్టర్ని విడుదల చేసి శివంపేట మండలంలోని అన్ని గ్రామాలలో ముఖ్యమైన ప్రదేశాలలో సైబర్ అవేర్నెస్ పోస్టర్స్ ను అంటించడం జరిగింది.తద్వారా ప్రజలందరూ కూడా చైతన్యవంతులు కావాలని ఏదైనా సైబర్ క్రైమ్ జరిగితే వెంటనే 1930 కు కాల్ చేయాలని మండల ప్రజలందరికీ తెలియజేయడం జరుగుతుంది.

# చింతల్ డివిజన్ అభివృద్ధి మా ముఖ్య లక్ష్యం

– కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ. ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 చింతల్ డివిజన్ రోడమేస్త్రీ నగర్ బి లో రూ 22లక్షలతో వేస్తున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... గత నెలలో పాదయాత్రలో మా దృష్టికి వచ్చిన సమస్యలు వెంటనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చామని దానిలో భాగంనే ఈ రోడ్డు పనులు పూర్తి చేస్తున్నామని అన్నారు. నాణ్యతతో సీసీ రోడ్డు పనులు పూర్తి చేయాలనీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ అశోక్,నాక్ ఏ ఈ నాగరాజు,సీనియర్ నాయకులు శేఖర్ రావు,బస్వారాజు , షఫీ,షబ్బీర్ , ఇస్మాయిల్ ,వాహబ్ , నయీమ్, యూసఫ్,వహీద్ తదితరులు పాల్గొన్నారు.

# పరిశుద్ధ్య కార్మికులకు నిత్యావసరాల సరుకుల పంపిణి.

మండల సీనియర్ విలేకర్ శేరిపల్లి నరేష్ స్వాతి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా,
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 20 :



మెదక్ జిల్లా. మండల కేంద్రమైన శివంపేట గ్రామానికి చెందిన సీనియర్ విలేఖరి శేరిపల్లి నరేష్ స్వాతి దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా శివంపేట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం శేరిపల్లి నరేష్ దంపతులు గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు నిత్యవసర సరుకులతో పాటు ఒక్కొక్కరికి 5 కేజీల సన్నబియ్యంను అందజేశారు. ఈ సందర్భంగా పరిశుద్ధ్య కార్మికులు మాట్లాడుతూ గత మూడు నెలల నుంచి తమకు వేతనాలు రావడం లేదని ఈ విషయం తెలుసుకున్న నరేష్ దంపతులు వారి పెండ్లి రోజు సందర్భంగా మాకు బియ్యంతో పాటు గా నిత్య వసర సరుకులు అందజేయడం చాల సంతోషంగా ఉందన్నారు. ఆ భగవంతుడి ఆశీర్వాదాలతో నిండు నూరేండ్లు చల్లగా ఉండాలని కోరుకుంటున్న మన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమాదేవి, విలేకరులు గోవింద్ చారి, రాజు, సానే ఆనంద్, రాజీపేట నగేష్, ఖదీర్ లతో పాటు పరిశుద్ధ్య కార్మికులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదల సొంతింటి కల సాకారం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జూన్ 20:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, దొంతి గ్రామంలో ఎన్నో ఏళ్లుగా పేదవాళ్లు ఎదురుచూస్తున్న సొంత ఇంటి కల సాకారం చేస్తున్న మన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటున్న ప్రతి పేదవారి కుటుంబం జీవితాంతం రుణపడి ఉంటుంది. అలాగే నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన దొంతి గ్రామ కాంగ్రెస్ పార్టీ.దొంతి గ్రామంలో మొట్ట మొదటగా మొదలవుతున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసి ముగ్గు పోయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యల్లో పాల్గొన్నారు.

# సంగం డెయిరీ ఔట్లెట్ ను ప్రారంబించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జూన్: 20



నల్లగొండ జిల్లా మిర్యాలగూడ టౌన్ రెడ్డికాలనీ నందు నూతనంగా ఏర్పాటు చేసిన సంగం డెయిరీ (పాలు %ఽ% పాల పదార్థాలు) ఔట్లెట్ ను మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు,మరియు తిప్పన విజయసింహ రెడ్డి,ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంబించారు ఈ సందర్భంగా పూజ అనంతరం మాజీ ఎమ్మెల్యే లు రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు.. తదుపరి వారు మాట్లాడుతూ సంగం డెయిరీ ఎంతో పేరు ప్రఖ్యాతులు గల సంస్థ కాబట్టి వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించి అందరి మన్ననలు పొంది యాజమాన్యం లాభాలు గడించాలని ఆకాంక్షించారు. కార్యక్రమములో ఎండి. మోషీన్ అలీ, యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, పాలుట్ల బాబయ్య, సోము సైది రెడ్డి, కుర్ర శ్రీను నాయక్,నల్లమోతు సాంబశివ రావు, పగిడిమర్రి నాగేంద్ర చారి, తుమ్మల ఫణి కుమార్,ఔట్లెట్ నిర్వాహకులు ఎండి. షోయబ్,సురేష్, నాయకులు పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్,యర్రమళ్ళ దినేష్,షెహనాజ్ వేగం,పోలు నాగార్జున,చందు యాదవ్,పెండ్యాల పద్మ, కోదాటి రమా, ఈశ్వర్ చారి,బైరం గోపి, జేరిపోతుల రాములు గౌడ్,మాలావత్ రవీందర్ నాయక్,బండి వెంకటేశ్వర్లు,మన్నెం శ్రీనివాస రెడ్డి,గుడిసె దుర్గా ప్రసాద్,కొర్రపిడత లింగరాజు,కొండారపు బ్రదర్స్,లక్ష్మయ్య, అనంత రెడ్డి,రామవతరం,గంగుల బిక్షం,సైదా నాయక్, శంకర్ నాయక్,చిన్నం రమేష్ బాబు,చింటూ కుమార్, ఫయాజ్, ఆయిల్ శ్రీను, అశోక్ తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ బగలాముఖి అమ్మవారి సన్నిధిలో అంగన్వాడి పిల్లలకు అక్షరాభ్యాసం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జూన్ 20 :

మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలోని అంగన్వాడి పిల్లలకు బగులాముఖి అమ్మవారి గుడిలో అక్షరాభ్యాసాలు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర శర్మ పూజారి చేతుల మీదుగా చిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ సిడిపిఓ హేమా భార్గవి హాజరై నారు. చిన్నారులకు అమ్మవారి సన్నిధిలో అవకాశం చాలా మంచిదని చిన్నారులు ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో ఉండి మంచి అక్షరాభ్యాసాన్ని కొనసాగించాలని ఈ కార్యక్రమంలో తల్లులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సూపర్వైజర్ సంతోష అంగన్వాడీ టీచర్లు నవీన,కృష్ణవేణి ఆయాలు, జయమ్మ,సుశీల, లావణ్య మరియు పిల్లల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రోహిత్ రాజ్ చేతుల మీదుగా, టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ క్లైయిమ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం నందు తోగ్గుడెం గ్రామం నందు డిసెంబర్ నెలలో యాక్సిడెంట్ అయ్యి ప్రాణాలు కోల్పోవడం జరిగింది. ఈ సందర్భంగా.బాధిత కుటుంబానికి ఆర్థిక రక్షణ గా తన్నీరు అనిల్ కుమార్ టాటా కంపెనీలో తీసుకున్న టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ క్లెయిమ్ చెక్ నురోహిత్ రాజ్ చేతుల మీదుగా,టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ నామిని అయిన అనిల్ కుమార్ భార్య నాగ లక్ష్మీ కీ అందజేయడం జరిగింది.

# మండల విలేకర్ శేరిపల్లి నరేష్ స్వాతి దంపతుల పెళ్లి రోజు.

ఘనంగా సన్మానించిన శివంపేట సీనియర్ ప్రెస్ క్లబ్.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 20 :



మెదక్ జిల్లా. శివంపేట మండల సీనియర్ విలేకర్ శేరిపల్లి నరేష్ స్వాతి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా గూడూరు గ్రామంలోని శ్రీ గురు పీఠం లో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం, మండల సీనియర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ప్రెస్ క్లబ్ సభ్యులు గోవిందా చారి, వజ్జరాజు, వెంకటేష్, శెట్టిపల్లి వెంకటేష్, సానే ఆనంద్, కొంతన్ పల్లి సత్య నారాయణ, రాజీపేట నగేష్ ఆధ్వర్యంలో దంపతులను శాలువాతో సన్మానించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఏఐఏబిఆర్వైఎస్ ఖైరతాబాద్ నియోజకవర్గం అధ్యక్షులుగా తలారి సునీల్ కుమార్

ప్రజా గొంతుక కూకట్ పల్లి




గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ని ఖైరతాబాద్ నియోజకవర్గం ఇందిరానగర్ బస్తి లో అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం గ్రేటర్ హైదరాబాద్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సంగం జాతీయ కోఆర్డినేటర్ యస్. వరుణ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాదారం వినయకుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కర్క నాగరాజు హాజరయ్యారు. అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం ఖైరతాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు గా ఇందిరానగర్ బస్తి కి చెందిన తలారి సునీల్ కుమార్ ను ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ యూసఫ్, కోశాధికారిగా తణుకుల నాగరాజు లకు ముఖ్య అతిధుల చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.... అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని నియోజకవర్గం లో అంబేద్కర్ సంఘాన్ని బలోపేతం చేస్తూ దళితుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. వక్తలు మాట్లాడుతూ.... అంబేద్కర్ చిన్న తనం నుండే అనేక కష్టాలను, అంటరానితానాన్ని ఎదుర్కొని ప్రపంచ మేధావి స్తాయి కి ఎదిగారు అని మన దేశానికి భారత రాజ్యాంగాన్ని రచించి మహిళాల హక్కుల కోసం పోరాడి తన న్యాయ శాఖ మంత్రి పదివికి రాజీనామా చేశారు.కొట్లాది మంది కోసం తన కుటుంబాన్ని త్యాగం చేశారు. బాబాసాహెబ్ అందరివాడు అని కొందరి వాడు కాదు అని వక్తలు తెలిపారు. పదవులు పొందిన వారు అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రటరీ జనరల్ జయప్రకాష్ , గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కర్క నాగరాజు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు బేగరి రాజు, పద్మారావు,రాష్ట్ర కార్యదర్శి అప్పలరాజు, కోశాధికారి బాపనపల్లి ప్రమోద్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శంకర్ బాబు , గ్రేటర్ ఉపాధ్యక్షులు మంజుల,ప్రొఫెసర్ వెంకటదాస్,గ్రేటర్ ఉపాధ్యక్షులు,సాతిరి వినయకుమార్, కర్క మహేష్, రవి,మంజుల,తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ ఉపాధ్యక్షులు ఎన్నికైన చిలుకల శ్రీనివాస్ యాదవ్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో శనివారం రోజు చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని యాదవ సంఘం భవనంలో జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన చిలకల శ్రీనివాస్ యాదవ్ ను మరియు యాదాద్రి భువనగిరి జిల్లా అఖిలభారత యాదవ మహాసభ జిల్లా డైరెక్టర్ గా ఎన్నికైన నల్ల గణేష్ యాదవ్ ని చౌటుప్పల్ అఖిలభారత యాదవ సంఘం చౌటుప్పల్ మండల కమిటీ అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ నేతృత్వంలో శాలువాలతో పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ యొక్క సన్మాన కార్యక్రమంలో యాదవ సంఘం గౌరవ సలహాదారులు నల్ల పార్వతాలు యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి గంగనబోయిన వెంకటేష్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు ఎరసాని సతీష్ యాదవ్, మల్లికార్జున దేవస్థానం అధ్యక్షులు ఆవుల యేసు యాదవ్, ప్రధాన కార్యదర్శి మార్గం నరసింహ యాదవ్, ఉపాధ్యక్షుడు గుణమోని లింగస్వామి యాదవ్, నాయకులు ఎర్రగొని మల్లేష్ యాదవ్, గజ్జి పాండు యాదవ్, మెండే మల్లేష్ యాదవ్, ఎర్రసాని శేఖర్ యాదవ్, మార్గం వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొని సన్మానించారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూత.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 20:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, బిజిలిపూర్ గ్రామ ప్రాథమికోనత పాఠశాల విద్యార్థులకు నోటు బుక్స్, పెన్ను, పెన్సిల్స్, బిజిలిపూర్ గ్రామస్తులైన ఏశం అనిల్ కుమార్ తన డబ్బులు పదివేల రూపాయల విలువ గల వస్తువులను విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్ర రెడ్డి, ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, ప్రసన్న,హనుమంతు, మమత పాల్గొన్నారు.

# మధిరలో జోరుగా కొనసాగుతున్న ప్రభుత్వ స్థలాల కబ్జాలు..

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

డొంక మున్సిపాలిటీరోడ్లను దర్జాగా కబ్జా...నాయకుల అండతో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు సర్వేల సర్వేల పేరుతో చోద్యం చూస్తున్న అధికారులు డిప్యూటీ సీఎం ఆదేశించిన కూడా మధిర స్మశాన వాటిక స్థలాన్ని ఆక్రమించిన వారికి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నంత ఈజీనే అధికారులకు ఏ పనైనా..దస్తావేజులు ఉండి, సొంత స్థలంలో ఇళ్లు కట్టుకుంటేనే మీకు అనుమతులు ఉన్నాయా...?లేవా? అని ఆరా తీసే మున్సిపల్ అధికారులు డొంక, రోడ్లను ప్రభుత్వ భూములను దర్జాగా కబ్జా చేసి ఆపై అక్రమ కట్టడం చేపట్టినా పట్టించుకోవడం లేదు. మధిర విజయవాడ దెందుకూరు బైపాస్ రోడ్డు సమీపంలోని కోటిలు విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ఆపై అక్రమ కట్టడాలు చేపడుతున్న... చేపట్టినా సంబంధిత అధికార యంత్రాంగం చోద్యం చూస్తుండటంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారుల ఉదాసీనత కారణంగా అక్రమ నిర్మాణాలు పుట్టగొడుల్లా వెలుస్తున్నాయి. మరో పక్క అక్రమార్కులు ప్రభుత్వ భూములను( రోడ్లను) కబ్జా చేస్తున్నారు. మమల్ని ఎవ్వరు ఏమీ చేయలేరనే ధీమాతో ఏకంగా భారీ నిర్మాణాలను అధికారుల నాయకుల అండదండలతోనే ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపంలో రైల్వే స్టేషన్ రోడ్డులోని మార్కెట్ యాడ్ పోయే మార్గంలో అక్రమార్కులు విలువైన డొంక, రోడ్లను భూమిని కబ్జా చేశారు. గజం స్థలం అక్రమిస్తేనే ఆగ్రహించే రెవెన్యూ అధికారులు, కొన్ని వందల గజాలస్థలం రూ.కోటిలు విలువైన భూమిని కబ్జా రాయుళ్లు ఆన్యాక్రాంతం చేసినా చోద్యం చూస్తుండటంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.దస్తావేజులు ఉండి, సొంత స్థలంలో ఇళ్లు నిర్మించుకుంటేనే మీకు అనుమతులు ఉన్నాయా? లేవా? అని ఆరా తీసే అధికారులు డొంక పోరంబోకు భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడితే ఎందుకు మౌనం పాటిస్తున్నారో అర్థం కావడం లేదని స్థానికులు వాపోతున్నారు. అధికారుల నిర్లక్ష్యం మధిరలో కొందరి అధికారుల నిర్లక్ష్యంతో డొంక రోడ్లను ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు జరిగాయని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. సొంత స్థలాలు ఉన్నవారికి స్థలం పక్కన రోడ్డు ఉందంటూ దౌర్జన్యానికి తిరుగుతూ నిర్మాణాలు చేపడుతూ ఉంటే ఆ ప్రాంతంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు వత్తాసు పలుకుతూ సొంత స్థలం ఉన్న యజమానులపై దాడులకు పాల్పడుతున్నారు. రోడ్డు పక్కన నిర్వహించే దారిద్ర రేఖకు దిగువనున్న వారికి స్థలాలను ప్రభుత్వం కేటాయించినా కూడా వాటిని అమ్ముకొని మళ్ళీ ఆక్రమించుకున్న స్థలాలను ఇంటి నిర్మాణాలు చేపడుతుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం వారికి అండదండలతో కొమ్ముకాస్తున్నారు ఇది ఎక్కడ న్యాయము అర్థం అవడం లేదని సదరు స్థలానికి సంబంధించిన వారు ఆపోతున్నారు. సుమారు రూ.కోటి రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని కబ్జా చేసి దర్జాగా అక్రమార్కులు నిర్మాణం చేపడితే సంబంధిత శాఖల అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. అధికారులు తమ భాద్యతను సక్రమంగా నిర్వహించి ఉంటే కళ్ల ముందే జరుగుతున్న డొంక, రోడ్లను కబ్జాలో అక్రమ నిర్మాణాలను అడ్డుకునేవారని స్థానిక ప్రజలు అంటున్నారు.

# మధిర మండలం వంగవీడు ప్రాథమికోన్నత పాఠశాలలో ఉచిత నోటు పుస్తకాల పంపిణి

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




ఈ నూతన విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వం వారు ఒకటి నుండి 5వ తరగతి చదివే పిల్లలకు కూడా ఉచిత నోటు పుస్తకాలను అందించడం జరుగుతుంది.దానిలో భాగంగా మన మధుర మండలం వంగవీడు ప్రాథమికోన్నత పాఠశాలలో ఒకటి నుండి 5వ తరగతి చదివే పిల్లలందరికీ నోటు పుస్తకాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మద్రి కృష్ణయ్య, ఉపాధ్యాయుని/ ఉపాధ్యాయులు జగన్నాధరావు, రుద్రపోగు శ్రీను, స్నేహిత మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జనరల్ ఫండ్ క్యాంపెయిన్

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు







పి ఆర్ టీ యూ మధిర మండలశాఖ ఆధ్వర్యంలో 2025 సభ్యత్వం,జనరల్ ఫండ్ క్యాంపెయిన్ ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి,ఉపాధ్యాయ సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సంఘం పి ఆర్ టీ యూయం ఎల్ సి గా శ్రీపాల్ రెడ్డి ని గెలిపించిన ప్రతి ఉపాధ్యాయ,అధ్యాపకునికి కృతజ్ఞతలు పి ఆర్ టీ యూ జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్.రంగారావుపి ఆర్ టీ యూ మధిర మండలశాఖ ఆధ్వర్యంలో 2025 సంవత్సరానికి సంఘ సభ్యత్వం,జనరల్ ఫండ్ క్యాంపెయిన్ ను మండలంలోఘనంగా ప్రారంభించామని మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి పోలె సుధాకర్ పేర్కొన్నారు మండలంలో రామచంద్రాపురం ,జాలిముడి మల్లారం, సిరిపురం, మాటూరు, మర్లపాడు నిదానపురం ,జిలుగుమాడు తదితర పాఠశాలలో ఉపాధ్యాయులందరిని కలుసుకొని సంఘ సభ్యత్వం తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఈ క్యాంపెయిన్ లో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు మాట్లాడుతూ గత ఐదు దశాబ్దాలుగా ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి ఉపాధ్యాయుల సంక్షేమానికి పి ఆర్ టీ యూ ఎంతో కృషి చేసిందని భవిష్యత్తులో కూడా విద్యారంగ అభివృద్ధిలో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ముందుంటామని పేర్కొన్నారు. నల్గొండ -ఖమ్మం -వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పి ఆర్ టీ యూ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి ని గెలిపించి పి ఆర్ టీ యూ కు అండగా నిలిచిన ప్రతి ఉపాధ్యాయునికి, అధ్యాపకునికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామని పేర్కొన్నారు .పబ్లిక్ స్కూల్ స్థాపన పేరుతో పాఠశాలలను విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని ప్రస్తుతం ఉన్న పాఠశాలలనే అభివృద్ధి చేసి ప్రభుత్వ పాఠశాలల బలోపేతం అయ్యేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు .సి పి ఎస్ రద్దు ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులు మంజూరు, పి ఆర్ సి తదితర సమస్యల పరిష్కారానికి పి ఆర్ టీ యూ కృషి చేస్తుందని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి, పోలె సుధాకర్ ,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి జిల్లా భాద్యులు.వి రవికుమార్,కొమ్ము శ్రీనివాసరావు రాష్ట్ర బాధ్యులు ఎస్ కె మదార్, తూమాటి కృష్ణారెడ్డి, నాయకులు కొలగాని ప్రసాదరావు,కె శాంత బాబు, మల్లెల శ్రీనివాస్,ఎం బాబు రాజా ,డి శ్యామల రావు ఎం నాగేశ్వరరావు రుద్రపోగు శ్రీను జి కేశవులు పాల్గొన్నారు.

# హైకేర్ హాస్పటల్ ను ప్రారంభించినమంత్రిపొంగులేటి.

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




మధిర పట్టణంలోని విజయవాడ రోడ్ లో కార్పొరేట్ హంగులతో నూతనంగా నిర్మించిన హై కేర్ ఆసుపత్రిని నేడు రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. మధిర ప్రాంత ప్రజలకు చిరపరిచితులైన డాక్టర్ జంగా నవీన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇప్పటివరకు కాంగ్రెస్ ఆఫీసు ఎదురుగా హై కేర్ ఆస్పత్రిని నిర్వహిస్తున్నారు. మధిర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో ఆసుపత్రి నిర్వాహకులు హైదరాబాద్, విజయవాడ స్థాయిలో కార్పొరేట్ హంగులతో అధునాతన వైద్య పరికరాలు ల్యాబ్ లతో విజయవాడ రోడ్డులో ఈ హాస్పటల్ ను నిర్మించారు. ఈ ప్రాంత ప్రజలకు తక్కువ ఖర్చుతో అధునాతన వైద్యాన్ని అందించేందుకు ఈ ఆసుపత్రిని ఏర్పాటు చేసినట్లు డాక్టర్ నవీన్ రెడ్డి తెలిపారు.


RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 21 జూన్ 2025



# ఓ.యూ,లో కుందూరు జానారెడ్డి జన్మదిన వేడుకలు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జూన్:20

ఓ.యూ,లో కుందూరు జానారెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి మరియు మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ పేర్ల బాలు ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దలు జానా రెడ్డి, నేటి యువతకు,రాజకీయ నాయకత్వానికి ఆదర్శవంతమైన రాజకీయ చాణక్యునిగా వ్యవహరిస్తూ ఎంతోమందిని రాజకీయ నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత ఆయనకే సాధ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వలిగొండ నరసింహ, కొమ్మనబోయిన సైదులు యాదవ్,వంగూరి శివ,సాయి కుమార్, మనోజ్, శేఖర్, శివశంకర్ మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



# మధిర నియోజకవర్గ అభివృద్ధి చెందుతుంటే అది చూసి ఓర్వలేక అక్కసును వెళ్ళబోస్తున్న బిఆర్ఎస్ నాయకులు

సూరంశెట్టి కిషోర్ ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర నియోజకవర్గం అభివృద్ధి చెందుతూ ఉంటే దాన్ని చూసి ఓర్వలేక కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పై నిందలు వేయటమే పనిగా బిఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్నారని మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ అన్నారు.అబద్దాలు చెప్పి అధికారం లోకి వచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు మైనారిటీ లకు 12% రిజర్వేషన్ ఇస్తాం అని నిరుద్యోగ భృతి, డబల్ బెడ్రూమ్ ఇల్లు ఇలా చెప్పుకుంటే పోతే చాలా వున్నాయి 10సంవత్సరాలు అధికారం లో ఉండి ప్రజలకు నేరవేర్చింది ఏమి లేదు.. కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారం చెప్పట్టిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ఉచిత కరెంటు, రైతు రుణమాఫీ, రైతు బంధు 500 లకే గ్యాస్ ఇలా 6 గ్యారంటీలను అమలు చేస్తుంది. ఇందిరమ్మ ఇల్లు రాజీవ్ యువ వికాసం పథకాలు అమలు చేయబోతుంది ఎన్టీఆర్ ప్రేమన లేక కేటీర్ అని పలకబోయి ఎన్టీఆర్ అన్నారా ఎన్టీఆర్ మీద మీకు ఇప్పుడు ప్రేమ పుట్టుకు వచ్చిందా అధికారంలో ఉన్నప్పుడు ఎన్టీఆర్ పేరు పలకటం చేతకాని మీరు ఎన్టీఆర్ పేరు సూచించడం హాస్యాస్పదంగా ఉంది అన్నారు.మధిర అర్ఓబి మరమ్మత్తులు కొనసాగుతున్నాయి, మీ బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్నపుడు ఆర్ఓబిని పట్టించుకోకుండా వదిలివేయటంవలనే ఈరోజు భట్టి స్వయంగా పర్యవేక్షిస్తూ దానికి మరమ్మత్తులు చేపిస్తున్నారు మీరు కమిషన్ల కోసం పనిచేసారా ట్యాంక్ బండ్ నిర్మాణంలో ఎంత కమిషన్లు తీసుకొని పని చేసారు ఎందుకు అది 3సంవత్సరాలు పూర్తి కాకుండానే సిదిలావస్థకు చేరింది కమిషన్లు తీసుకోకుండా పని చేయని నువ్వు మధిర అభివృద్ధి, భట్టి గురించి మాట్లాడే వాడివి అయ్యావా కమలరాజ్జాలిముడి ప్రాజెక్ట్ తో మధిర మండలంలో పొలాలు సస్యశ్యామలంగా ఉన్నాయి బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు జాలిమూడి ప్రాజెక్టు అభివృద్ధి కోసం కనీసం ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా దాన్ని నిర్వీర్యం చేసిన ఘనత మీ బిఆర్ఎస్ ప్రభుత్వానిది మధిర మున్సిపాలిటీని అద్వాన్న స్థితిలోకి తీసుకు వెళ్ళింది మీరు పది సంవత్సరంలో అధికారంలో ఉండి మధిర పట్టణాన్ని సుందరీకరణ చేస్తామని మాటలు చెప్పి కనీసం కాలువలు రోడ్లు ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించకుండా మధిర మున్సిపాలిటీని అధ్వాన స్థితిలోకి నెట్టేశారు బిఆర్ఎస్ ప్రభుత్వం నాలుగు గోడలు కట్టి వంద పడకల హాస్పిటల్ పూర్తి అయింది అంటే సరిపోతుందా దానికి కావాల్సిన మౌలిక వసతులు డాక్టర్లు, అధునాతన యంత్ర సామాగ్రి ఇవన్నీ పూర్తి అయిన తర్వాతనే వంద పడకల హాస్పిటల్ ప్రారంభం జరుగుతుంది దానికి కావలసిన ఏర్పాట్లు అన్ని భట్టి విక్రమార్క యుద్ధ ప్రాతిపదికన చేపడుతూనే ఉన్నారు.మధిర అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఒక అధునాతన వ్యవస్థ ప్రపంచ దేశాల్లో నిర్వహిస్తున్నటువంటి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పై అధ్యయనం చేసి మధిర పట్టణంలో ప్రవేశపెట్టడం జరిగింది.బిఆర్ఎస్ ప్రభుత్వంలో మధిర నియోజకవర్గాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం వచ్చాక మధిర నియోజకవర్గ రూపురేఖలే మారిపోతున్నాయి, ప్రతి ఊరికి సీసీ రోడ్లు మధిర పట్టణానికి ఔటర్ రింగ్ రోడ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, లింకు రోడ్లు అభివృద్ధి, సమీక్రుత గురుకుల పాఠశాలలు మధిర బస్టాండ్ మధిరకు 6 లైన్ రోడ్డులు ఐటీ హబ్ మధిర నియోజకవర్గంలో విద్యావ్యవస్థని పటిష్ట పరచడం కోసం మధిర జూనియర్ కాలేజ్ మరియు రెసిడెన్షియల్ పాఠశాలలు, నూతన భవనాల కోసం నిధులు మంజూరు చేసి వాటి నిర్మాణాలు జరుగుతూనే ఉన్నాయి . ప్రతి గ్రామంలో లో వోల్టేజ్ సమస్యను రూపుమాపటం కోసం సబ్ స్టేషన్ల నిర్మాణాలు యుద్ధ ప్రాతిపదికన నిర్మాణం అవుతున్నాయి చెరువు కట్టలను ట్యాంకుబండ్లుగా మార్చడం రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో మధిర నియోజకవర్గం ఒక మోడల్ నియోజకవర్గంగా మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో రూపుదిద్దుకుంటుందని అని అన్నారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కర్నాటి రామారావు నిడమనూరి వంశీకృష్ణ మొదలగువారు పాల్గొన్నారు.

# అచ్చంపేటలో లైసెన్స్ లేకుండా పాఠ్యపుస్తకాల విక్రయాలపై చర్యలు తీసుకోవాలి

బిజేవైఎం అచ్చంపేట టౌన్ అధ్యక్షుడు శివ చంద్ర ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-




అచ్చంపేట పట్టణంలో ట్రేడింగ్ లైసెన్స్ లేకుండా అక్రమంగా ప్రైవేట్ పాఠశాలల పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్న దుకాణాలపై చర్యలు తీసుకోవాలని బిజేవైఎం నేతలు డిమాండ్ చేశారు. బిజేవైఎం అచ్చంపేట టౌన్ అధ్యక్షుడు శివ చంద్ర నేతృత్వంలో బుధవారం మున్సిపల్ ఇంచార్జి అధికారికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా శివ చంద్ర మాట్లాడుతూ, లైసెన్స్ లేకుండా పనిచేస్తున్న పుస్తక దుకాణాల వల్ల ప్రభుత్వానికి ఆదాయం నష్టమవుతోందని, విద్యార్థుల తల్లిదండ్రులు అధిక ధరలు చెల్లించి బుక్స్ కొనుగోలు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలకు లోబడి లేని ఈ వ్యాపారాలు వినియోగదారులకు నష్టం కలిగిస్తున్నాయని తెలిపారు.“ఈ అక్రమ వ్యాపారాలపై వెంటనే చర్యలు తీసుకోవాలి. నిబంధనలను ఉల్లంఘిస్తున్న దుకాణాలపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరుతున్నాం. దీనివల్ల ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది, తల్లిదండ్రులకు కూడా భారం తగ్గుతుంది,” అని శివ చంద్ర పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందులాల్ చౌహాన్, అమర్, చైతన్య చారి, అజయ్, అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర

డిఇఓ రమేష్ కుమార్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు.శుక్రవారం లింగాల మండలంలోని బాకారం, సూరపూర్, లింగాల ప్రాథమిక ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ పాఠశాలను డిఇఓ రమేష్ కుమార్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని ఉపాధ్యాయులను డిఇఓ కోరారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు, సమాజానికి నమ్మకం పెంచడానికి ఉపాధ్యాయుల పాత్ర కీలకం అని డిఇఓ రమేష్ కుమార్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులుగా మేము సిద్ధంగా ఉన్నామని, కావున తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు భరోసా ఇవ్వాలని అన్నారు. విద్యా వ్యవస్థను ముఖ్యంగా ప్రభుత్వ విద్యను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులుగా మనపై ఉందని ప్రతి ఒక్కరు గుర్తించాలని డిఇఓ సూచించారు.ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో పునః ప్రారంభం రోజునే విద్యార్థులకు నోటి పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, వర్క్ బుక్కులు ఇవ్వడం, మధ్యాహ్నం భోజనంలో నాణ్యతను పెంచడం వంటి చర్యలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను తల్లిదండ్రులకు తెలుపాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల చర్యలతో సర్కారు స్కూళ్లపై ప్రజలు కోల్పోయిననమ్మకాన్ని నిలబెట్టే లా చర్యలు తీసుకోవాలని డిఇఓ సూచించారు.డిఇఓ రమేష్ కుమార్ వెంట జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ మానపాడు నరసింహులు ఉన్నారు.

# చెరువులు కుంటలని కబ్జాచేసాడని ఎమ్మెల్యేపై మండిపడిన కోలన్ హనుమంత్ రెడ్డి.

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



సూరారం లోని పలు కాలనీల్లో బోరు బావులు ఎండి పోయి తీవ్ర నీటి కొరత ఏర్పడింది అంటూ కాలని వాసులు కొందరు రెడ్డిని కలిసి సమస్యను తెలియజేయగా శుక్రవారం కాలనీల్లో పర్యటించిన హన్మంత్ రెడ్డి స్థానికంగా ఉన్న నీటి కుంటను కబ్జా చేయడం వల్లనే నీటి కొరత ఏర్పడింది అన్నారు.సర్వే నెంబర్.21లో ఉన్న కొత్త కుంట చెరువు ను కొందరు బి.ఆర్.ఎస్ నాయకులు మట్టి పోసి నింపి చెరువును కబ్జాలు చేస్తున్నారని రూములు నిర్మించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోనీ పలు చెరువు లను స్థానిక ఎమ్మెల్యే అనుచరులు కబ్జాలు చేసి,ఆక్రమాలకు పాల్పడ్డారని వారిని వదిలే ప్రసక్తి లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చాక చెరువులు ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు ప్రభుత్వం హైడ్రా ను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు.కొత్త కుంట చెరువును ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తామని ఆక్రమణకు గురైన చెరువులను పునర్నిర్మించే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల్ల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సంతోష్ ముదిరాజ్, 130 డివిజన్ అధ్యక్షులు ఎస్ శ్రీధర్ రెడ్డి , శ్రీ రామ్ నగర్ కృష్ణ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నూతన పిసిసి కార్యదర్శిని ఘనంగా సత్కరించిన కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



వైరా పట్నంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నూతి సత్యనారాయణ గౌడ కి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు ఆర్థిక ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రి గౌరవ శ్రీ మల్లు భట్టి విక్రమార్క ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించినందున గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సన్మాన కార్యక్రమానికి హాజరై నూతి సత్యనారాయణ గౌడ్ ని మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ ఆధ్వర్యంలో దుశాలువ పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు మండల కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మండల బీసీ సెల్ అధ్యక్షులు చీలువేరు బుచ్చి రామయ్య పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# అరకొరగా లబ్ధిదారులకు అందని రేషన్ బియ్యం.

రేషన్ బియ్యం కోసం ఎదురుచూస్తున్న పేదలు.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 20:

మెదక్ జిల్లా.శివంపేట మండల వ్యాప్తంగా గ్రామాలలో నెల ముగుస్తున్న గాని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మూడు నెలల రేషన్ బియ్యం గ్రామాలలో సగం మంది లబ్ధిదారులకు మాత్రమే అందడం జరిగింది. మిగతా సగం లబ్ధిదారులు రేషన్ దుకాణాల చుట్టూ తిరుగుతున్నారు. కావున అర్హులైన లబ్ధిదారులకు వెంటనే బియ్యం అందేటట్లు చూడాలని కోరుకుంటున్న రేషన్ కార్డు లబ్ధిదారులు. జూన్ 1 నుండి 12 తారీకు మాత్రమే రేషన్ సరాపర చేయడం జరిగింది. 12 నుంచి 20 తారీకు గడుస్తున్నా కానీ రేషన్ దుకాణాల్లో కానరాని రేషన్ బియ్యం, ఉన్నతాధికారులు ఈ విషయంపై వెంటనే పేదవారికి బియ్యం అందేటట్లుగా చూడాలని కోరుకుంటున్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మోటివేషనల్ సందేశం ఇచ్చిన మండికారి బాలాజీ

"యోగం మన సనాతన ధర్మం ప్రసాదించిన అమూల్యమైన వరం"
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి /అచ్చంపేట :-



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండికారి బాలాజీ అడ్వకేట్ ఒక ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు. యోగా ప్రాముఖ్యతను వివరిస్తూ ఆయన, "యోగం సనాతన ధర్మం మనకు అందించిన గొప్ప ఆధ్యాత్మిక మరియు శారీరక సాధన. నేడు అది ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందింది. ప్రతి ఒక్కరూ యోగా చేస్తే శరీరానికి ఆరోగ్యం, మనస్సుకు శాంతి లభిస్తుంది" అని తెలిపారు. యోగాసనాలు నిత్య సాధనగా చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పేర్కొన్నారు. ప్రాణాయామం వలన శ్వాసపటుత్వం మెరుగవుతోందని, అది మనలో ఆత్మవిశ్వాసాన్ని, విజ్ఞానాన్ని పెంపొందించదన్నారు. ఇంకా మాట్లాడుతూ %-% "యోగం కేవలం ఆసనాలపైనే కాదు, అది జీవనశైలి. మనం ప్రతిరోజూ కొంత సమయం కేటాయించి యోగాసనాలు చేస్తే, శారీరకంగా సురక్షితంగా, మానసికంగా స్థిరంగా ఉండగలుగుతాం. ధ్యానం ద్వారా మనసు ఏకాగ్రతను పొందుతుంది. జీవితంలో విజయాలవైపు దారి చూపుతుంది" అని వివరించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రజలంతా ఆచరణాత్మకంగా పాటించి, ఆరోగ్య జీవనానికి శ్రీకారం చుట్టాలని ఆయన పిలుపునిచ్చారు.



# హాలియా పెద్ద మస్జీద్.... మస్జిద్ -ఏ మునవ్వరా నూతన కమిటీ నియామకం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జూన్: 20

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా మున్సిపాలిటీలో సాగర్ రోడ్డులో గల పెద్ద మసీదు మస్జిద్ -ఏ -మునవ్వరా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.నూతన కమిటీ అధ్యక్షులుగా షేక్ అజీమొద్దీన్ ను ఓటింగ్ ద్వారా ఎన్నుకోవడం జరిగింది.అదేవిదంగా కమిటీ ఉపాధ్యక్షులుగా ఎండి.అబ్రార్ మొహినుద్దీన్, ఎండి.అసిఫ్ ఖాన్,షేక్.గౌస్ బాబా,సెక్రటరీ గా డాక్టర్ ఎండి.జాహేద్, జాయింట్ సెక్రటరీ గా షేక్.గౌస్ (ఎలక్ట్రీషియాన్), క్యాషియర్ గా షేక్.మహిముద్ ను ఎన్నుకోవడం జరిగింది. అదేవిదంగా షేక్.హబీబ్, ఎండి.ఖలీల్, షేక్.ఖాదర్ బాబా ఎండి.నాసర్ (చికెన్ సెంటర్) షేక్.ఇమ్రాన్,ఎండి.సల్మాన్,ఎండి.అబ్దుల్లా,ఎండి.రఫీ,షేక్.నాసర్,షేక్.బాబా సల్మాన్,షేక్.రఫీ,షేక్.ఇక్బాల్ షేక్.జాఫర్,షేక్.లతీఫ్ లను కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

# ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా మోదుగు బాలకృష్ణ నియామకం

ఉత్తర్వులు అందజేసిన ఎంపీ ఆర్ కృష్ణయ్య..
ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి సంఘం ఆర్. కృష్ణయ్య యూనియన్ రాష్ట్ర అధ్యక్షులుగా మోదుగు బాలకృష్ణ నియామకం అయ్యారు. ఈ మేరకు రాజ్యసభ సభ్యులు, బీసీ సంఘం జాతీయ నాయకులు ఆర్ కృష్ణయ్య, యాదవ్ యాదవ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నోకాలమ్మ నుండి ఆయన నియామకపు ఉత్తర్వులు అందుకున్నారు. ఇప్పటివరకు రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన బాలకృష్ణ అంకితభావం, సమర్థతను గుర్తించి రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. అనంతరం బాలకృష్ణ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి నిరంతరం పాటు పడతానని తెలిపారు. మరోసారి నా సేవలను గుర్తించి పదవి అందించిన ఆర్ కృష్ణయ్య, నోకాలమ్మ, ఇతర పెద్దలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆయన ధన్యవాదాలు తెలిపారు.



# సీసీరోడ్డుపనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కార్పొరేటర్

ప్రజా గొంతుక గాజులరామారం

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 – గాజుల రామారం డివిజన్ "ఒక్షిత హిల్ వ్యూ" కాలనీ నందు 60.00 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ప్రజా సంక్షేమమే పరమావధిగా అభివృద్ధి పరుస్తున్నామని అన్నారు.అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని శివారు ప్రాంతాలలో రోజురోజుకు వెలుస్తున్న కొత్త కాలనీలలో మౌలిక వసతుల కల్పనను ప్రాధాన్యత క్రమంలో చేపడుతున్నామని అన్నారు. రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి సర్వతోముఖాభివృద్ధిగా తీర్చిదిద్దుతామన్నారు. అనంతరం ఒక్షిత హిల్ వ్యూ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే, కార్పొరేటర్ లను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఒక్షిత హిల్ వ్యూ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణ గౌడ్, ఉపాధ్యక్షులు సి.నాగరాజు, అడ్వైజర్ ఎం. సురేంద్ర, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి నవాబ్ భాయ్, సీనియర్ నాయకులు తెలంగాణ సాయి, మూసా ఖాన్, చెట్ల వెంకటేష్, చందు సుంకరి, బోయిని మహేష్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, దూలప్ప, సమ్మయ్య యాదవ్, రాములు గౌడ్, కరుణాకర్ రాజు, శివా నాయక్, జునైద్, ప్రసాద్, గౌస్,వాహీద్,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# దోమలపై అవగాహన సదస్సులో పాల్గొన్న కమిషనర్, కార్పొరేటర్,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం జూన్ 20,




రామచంద్రపురం డివిజన్ ఓల్డ్ రామచంద్రపురం లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో(పెద్ద స్కూల్) లో దోమల నివారణకు కొరకు జిహెచ్ఎంసి ఎంటమాలజీ డిపార్ట్మెంట్ ద్వారా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు నిర్వహించినా కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ సురేష్,ఎఎంవోహెచ్ విజయమోహన్,ఎస్ఎస్ పవన్,ఎంటమాలజీ ఏఈ తిరుపతయ్య,స్కూల్ ప్రిన్సిపాల్ రాథోడ్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు,రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ సదస్సులో,దోమల వల్ల కలిగే వ్యాధులు,వాటి నివారణ మార్గాల గురించి ప్రజలకు తెలియచేసి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం,దోమతెరలు ఉపయోగించడం,ఇతర నివారణ చర్యల గురించి తెలుపడం జరిగింది.అలాగే దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి ఇళ్ళలో పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూడడం,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మంచిది అని మలేరియా,డెంగ్యూ,చికెన్‌గున్యా వంటి వ్యాధులు దోమల ద్వారా వ్యాప్తి చెందుతాయి.ఈ వ్యాధుల గురించి,వాటి లక్షణాల గురించి సదస్సులో వివరించడం జరిగింది.ప్రజలకు దోమల నివారణపై అవగాహన కల్పించడం,తద్వారా వ్యాధుల బారిన పడకుండా కాపాడడం ఈ సదస్సు యొక్క ముఖ్య లక్ష్యం అని కార్పొరేటర్ తెలిపారు.వారితో జిహెచ్ఎంసీ అధికారులు,ఎంటమాలజీ అధికారులు,స్కూల్ టీచర్స్.

# పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలి

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ లో పనిచేస్తున్న 259 కాంట్రాక్ట్ కార్మికులకు మూడు నెలల నుండి జీతాలు చెల్లించక పోవటాన్ని నిరసిస్తూ గత రెండు రోజుల నుండి శాంతియుతంగా విధులు బహిష్కరించి ఆందోళన చేస్తున్నారు వారికి రావలసిన జీతాలు ఇవ్వకుండా అధికారులు జిల్లాలో ఉన్న మంత్రులు పట్టించుకోకపోవడం వల్ల రోగులందరూ తీవ్ర ఇబ్బందులు పడుతుంటే నిమ్మకి నీరే తిన్నట్లు ఎవరించటాన్ని టి యు సి ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జే ఉపేందర్ ఆరోపించారు గత మూడో రోజుల సందర్భంగా హాస్పటల్ ఆవరణలో నిరసన ర్యాలీ నిర్వహించి హాస్పటల్ నందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా జీ రామయ్య ఉపేందర్ మాట్లాడుతూ ఆకలి ఆకలితో అలమటిస్తూ మూడు నెలల నుండి పనిచేస్తున్న కార్మికుల జీతాల గురించి అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమని వారన్నారు ఒకవైపు ఇళ్ల కిరాయి కట్టలేక పిల్లలకు స్కూలు ఫీజులు కట్టలేక వచ్చే జీతాలు రాకపోవటం వల్ల కార్మికులు అనివార్యం వాళ్ళని విధులు బహిష్కరించారు తప్ప మరొకటి కాదు మంత్రుల దృష్టికి తీసుకుపోయిన ఫలితం లేదంటే దీనికి పరిష్కారం ఎవరు చూపెడతారని వారు వాపోయారు, కావున జిల్లా కేంద్రంలో ఉన్న మంత్రి గాని ఆర్థిక మంత్రిగాని రెవెన్యూ మంత్రి ఉండి కూడా నిత్యం ఆసుపత్రిలో కార్మికులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోకపోవడం ఏమిటని వారి ప్రశ్నించారు కావున ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకొని కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్లో ఉన్న జీతాలను చెల్లించాలని విజ్ఞప్తి చేస్తున్నాం లేనియెల్ల జరిగే ఆందోళనకు అధికారులే బాధ్యత వహిస్తారని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమాలు రమణ అంబేద్కర్ విజయమ్మ జగదీష్ సమత అశోకు శ్రీను వెంకటరమణ వెంకటేశ్వర్లు తదితరులు నాయకత్వం వహించారు.

# హాలియా సి ఐ గా సతీష్ రెడ్డి.ఎస్ ఐ గా సాయి ప్రశాంత్






(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జూన్:20

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా సిఐ గా బాధ్యతలు తీసుకున్న సీఐ సతీష్ రెడ్డి సార్ కి శుభాకాంక్షలు మరియుహాలియా ఎస్ఐ గా బాధ్యతలు తీసుకున్న ఎస్ఐ సాయి ప్రశాంత్ సార్ కి శుభాకాంక్షలు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 21 జూన్ 2025



# నిరుపేద కుటుంబానికి నీడ ఇందిరమ్మ ఇల్లు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ 16వ వార్డులో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరియు రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సహకారంతో నిరుపేద కుటుంబానికి చెందిన నకరికంటి మనిషా కు ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ గంజి శ్రీనాథ్, బిల్ కలెక్టర్ రాజు,షాదిఖాన చైర్మన్ కరీంమాజీ చైర్మన్ ఎజాస్ పాషా,కానుగుల వెంకటయ్య,బడుగు అంజయ్య,మైలారం రాఘవేంద్ర,అజ్జు,జాఫర్, షరీఫ్, మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.



# తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

వేములవాడ నియోజకవర్గం చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో క్రికెట్ గ్రౌండ్ సందర్శనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి , వేముల వాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లు శుక్రవారం రోజున విచ్చేసిన నేపథ్యంలో కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి,కోరుట్ల నియోజకవర్గం లోని యువతను ప్రోత్సహించే విధంగా ప్రతి గ్రామానికి క్రీడ సామాగ్రి, క్రికెట్ కిట్లు అందజేసేలా చూడాలని కోరారు..ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, పైడిమడుగు గ్రామ శాఖ అధ్యక్షులు మరిపెల్లి జనార్ధన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాకేష్ రెడ్డి,మహేష్ లు పాల్గొన్నారు



# హాలియా కేజీబీవీ స్కూల్లో గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ పై లైన్ డిపార్ట్మెంట్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జూన్: 20

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా కేజీబీవీ స్కూల్లో గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ పై లైన్ డిపార్ట్మెంట్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేయడం జరిగింది, పిల్లలపై జరుగుతున్న లైంగిక వేధింపులపై మరియు కౌమార దశ, వ్యక్తిగత పరిశుభ్రత,హెల్ప్ లైన్ నెంబర్స్ 1098,100,181, చైల్డ్ అబ్యూస్, చైల్డ్ లేబర్, అక్రమ రవాణా, మిషన్ వాత్సల్య, చైల్డ్ మ్యారేజ్ మేనరిక వివాహాల వలన కలిగే నష్టాల గురించి న్యూట్రిషన్, హ్యాండ్ వాష్ ప్రాముఖ్యత, సీజనల్ వ్యాధుల గురించి తీసుకోవలసిన జాగ్రత్తల పై పిల్లలకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణ, హై స్కూల్ టీచర్ శైలజ, ఐసిడిఎస్ సూపర్వైజర్స్, రమాదేవి సరిత కేజీబీవీ స్కూల్ ప్రిన్సిపల్ హైమావతి స్కూల్ స్టాప్, హెల్త్ సూపర్వైజర్, సబిత, ఐసీపీఎస్ డిపార్ట్మెంట్ మహేష్,ఏఎన్ఎం శ్రీలక్ష్మి, ఆశ వర్కర్స్ నాగేంద్ర సత్యవతి పద్మ అన్నపూర్ణ అంగన్వాడీ టీచర్స్ వజ్రమ్మ,పుష్ప, కిషోర్ బాలికలు పాల్గొనడం జరిగింది



# పట్టాభిరామ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగాదినోత్సవం

శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 20 (ప్రజాగొంతుక) :

అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని నేడు మియాపూర్ డివిజన్ మయూరి నగర్ పార్క్ లో నిర్వహించనున్న యోగ కార్యక్రమానికి భారతీయ పార్టీ సీరియల్ నాయకులు పట్టాభిరామ్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమంలో పాల్గొనే మహిళలకు, పురుషులకు టీ షర్ట్స్ అందించే కార్యక్రమం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ జీవితం ఆరోగ్యంగా, నిత్యం ఉషారుగా, అనారోగ్య రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఉదయం ఒక గంట సేపు యోగాసనాలు వేసి ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నించాలని సూచిస్తూ రేపు జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సూచిస్తూ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, లక్ష్మణ్ ముదిరాజ్, మహేష్ యాదవ్, గణేష్, ఆంజనేయులు సాగర్, శ్రీనివాస్, అరవింద్ రాము ,రాజేందర్, మొదలగు వారు పాల్గొన్నారు.



# మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన పెద్దపల్లి ఎమ్మెల్యే

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ మంత్రిగా నియమితులైన రాష్ట్ర వ్యవసాయ శాఖ తుమ్మల నాగేశ్వర రావుని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు వారి వెంట రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు మరియు కరీంనగర్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ ఉన్నారు.



# సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ రాగం శంకుస్థాపన

శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 20 (ప్రజాగొంతుక) :

శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని హల్ కాలనీ లో రూ.4 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గం మరియు కాలనీ ల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం 4 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# చుంచుపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన సమావేశాలు

పాల్గొన్న ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘు రాంరెడ్డి
ప్రజా గొంతుక న్యూస్ జూన్ 20 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

(చుంచుపల్లి ) చుంచుపల్లి మండలంలోని నందాతండా, ధన్ బాద్, గౌతంపూర్, రుద్రంపూర్, పెనగడప గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఎంపీ రామ సహాయం రఘు రాంరెడ్డి పాల్గొన్నారు. మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, పెదబాబు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ తదితర కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆత్మీయ సమావేశంలో ఎంపి మాట్లాడుతు కాంగ్రెస్ పథకాలను వివరించారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేసి ఇంకా ముందుకు తీసుకుపోవడానికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో దగా పడ్డ తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టే విధంగా మేనిఫెస్టోను రూపొందించడమే కాక వాటిని సమర్ధవంతంగా అమలు చేస్తున్నామని తెలియచేయడానికి సంతోషిస్తున్నామన్నారు. వివిధ వర్గాలను, సంఘాలను, సంస్థలను వ్యక్తులను సంప్రదించి, వారి సమస్యలను విశ్లేషించి ఓ తేజోవంతమైన మరియు సమగ్ర సుస్థిర తెలంగాణాను అభివృద్ధి పరచే విధంగా ముందుకు వెళుతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లోని ప్రతీ హామీని తప్పకుండా అమలుచేసి తెలంగాణ ప్రజల భవిష్యత్తును బంగారు బాటలో ముందుకు నడిపిస్తామని యావత్తు తెలంగాణ సమాజానికి హామీ ఇస్తున్నామని తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో చుంచుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంతోటి పాల్, సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, కాంగ్రెస్ నాయకుడు జేవిఎస్ చౌదరి, రైల్వే బోర్డు సభ్యులు వై శ్రీనివాస్ రెడ్డి, టెలికాం బోర్డు సభ్యులు బోదాసు కనకరాజు, ఆర్టీఏ బోర్డు సభ్యులు బాదర్ల జోషి, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్స్ ఎండి రజాక్, ఎస్ పితాంబరం, కాంగ్రెస్ నాయకులు బాల పాసి, తలుగు అనిల్, రావి రాంబాబు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ శ్రేణులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, కార్యకర్తలు మహిళలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలి...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ క్యాంపు ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం మంథని మండలం బట్టుపల్లి గ్రామంలో నిర్వహించిన పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,, గిరిజనుల వికాసానికి సామాజిక ఆర్థిక అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమం రూపొందించిందని అన్నారు. బట్టుపల్లి గ్రామంలో నేడు జరుగుతున్న ప్రత్యేక క్యాంపులో ప్రజల నుంచి ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, జన్ ధన్ బ్యాంక్ అకౌంట్ , నరేగా జాబ్ కార్డు, మొదలగు వివిధ పథకాల కోసం దరఖాస్తుల స్వీకరించి అర్హులైన వారందరికీ అందిస్తామని అన్నారు.ప్రభుత్వానికి సంబంధించి ప్రతి కార్యక్రమం సాక్షి రేషన్ పద్ధతిలో గిరిజన ఆదివాసులందరికీ అందించేందుకు ప్రభుత్వం పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమం అవగాహన క్యాంప్ ఏర్పాటు చేశామని, ప్రజలు ఈ క్యాంప్ ను వినియోగించుకుని ప్రభుత్వం అందించే వివిధ పథకాలకు తమ దరఖాస్తులను సమర్పించి అర్హులైన వారు లబ్ధి పొందాలని కలెక్టర్ కోరారు. పోడు భూముల పట్టాలు ఉన్న గిరిజన ఆదివాసీలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇందిరా గిరిజన సౌర వికాసం పథకం కింద ఉచితంగా సౌర విద్యుత్ మోటార్, డ్రిప్ సౌకర్యం ఆరు లక్షల రూపాయలు ఖర్చు చేసి అందిస్తున్నారని, దీనికోసం కనీసం 5 ఎకరాల భూమి ఉండాలని, మన జిల్లాలో అంత విస్తీర్ణంలో ఒక్కరి దగ్గరే పోడు భూములు లేనందున, 2,3 గిరిజన రైతులు కలిసి వస్తే సంయుక్తంగా 5 ఎకరాల బ్లాక్ తయారు చేసి ఈ పథకం వర్తింప చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





శనివారం 21
జూన్ 2025

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## ఓదెల మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన.

ఎంపీ గడ్డం వంశీ కృష్ణ ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం







పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు.కాంగ్రెస్ నాయకులు , పెద్దపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, అల్లం సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, పెద్దపల్లి ప్రజల గుండెల్లో కాక ఉన్నారని ఈ ప్రాంత ప్రజలకు సేవ చేస్తూ ముందుకు సాగుతామని అన్నారు. మల్లన్న ఆలయ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు.తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి చర్చిస్తామని హామీ ఇచ్చారు. తాను తన తండ్రి మంత్రి వివేక్ పెద్దపల్లి ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తామని , ఎంపీ ఫండ్స్ నుండి ఆలయనికి నిధులు మంజూరు చేస్తామని మరియు రైల్వే స్టేషన్ అభివృద్ధి , పలు రైలు ఆగే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్, అల్లం సతీష్ , పచ్చిమట్ల శ్రీనివాస్ , బండి సది ,వంగ రవీందర్ ,సతురి రవి , వెంకట్ రెడ్డి , సురేష్ , గుండేటి రాహుల్ , ప్రభకర్ , రాజేష్ ,ఆవుల ముత్తయ్య ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఊషన్నపల్లిలో ప్రైవేట్ స్కూళ్ల వాహనాలను అడ్డుకున్న గ్రామస్తులు

అనుమతి లేని ప్రైవేట్ వాహనదారులపై ఎంఈఓ ఆగ్రహం ప్రజా గొంతుక ప్రతినిధి //కల్వశ్రీరాంపూర్





కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామానికి వచ్చిన ప్రైవేటు స్కూళ్ల వ్యాన్లు, బస్సులను గ్రామస్తులు అడ్డుకున్నారు. తమ గ్రామానికి రావద్దని, గ్రామంలోని పిల్లలందరినీ మా ఊరి ప్రభుత్వ పాఠశాలలోనే చదువాలని ప్రజలు ప్రైవేటు స్కూళ్ల వాహనాలను అడ్డుకున్నారు. గ్రామంలోని పిల్లలందరినీ సకల సౌకర్యాలతో పాటు ఉచిత నాణ్యమైన విద్యను అందించే ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనే చదివించాలని వారు కోరుతూ ప్రైవేట్ వాహనాలను అడ్డుకున్నారు. ఉదయం వాహనాలు వచ్చే సమయానికి వారు గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయం వద్ద వేచి ఉన్నారు. వ్యాన్లు, బస్సుల్లో ఎక్కుతున్న పిల్లల్ని దించి వేశారు. ఈ ఘటనతో అక్కడ గ్రామ ప్రజలందరూ గుమిగూడారు. గ్రామ ప్రజలందరూ కలిసి ప్రైవేట్ పాఠశాలల వ్యాన్లు, బస్సులను అడ్డుకుంటున్న విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య శ్రీరాంపూర్ ఎంఈఓ సిరిమల్ల మహేష్ కు సమాచారం ఇవ్వడంతో ఆయన హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. అక్కడ ప్రైవేటు పాఠశాలల వ్యాన్లు ఎక్కించడానికి సిద్ధంగా ఉన్న పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడారు. పిల్లల్ని ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు పంపించాలని కోరారు. అక్కడే ఉన్న పెగడపల్లి, శ్రీరాంపూర్ గ్రామాల్లోని ప్రైవేట్ పాఠశాలల వ్యాన్లు, బస్సులను తనిఖీ చేశారు. పిల్లల్ని వ్యాన్లలో తీసుకెళ్లడానికి మీకు పర్మిషన్ ఉందాని ఎంఈఓ అడగడంతో వారు లేదని సమాధానమిచ్చారు. పర్మిషన్ లేకుండా ఎలా నడుపుతున్నారని, పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనుంచి పిల్లలను తీసుకెళ్లడానికి అనుమతి లేని, మంచి కండిషన్లో లేని ఏ వాహనం వచ్చినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, సంబంధిత పాఠశాలల గుర్తింపును రద్దు చేస్తామని ఎంఈఓ మహేష్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మహేష్ మాట్లాడుతూ ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ పిల్లల్ని అద్భుతంగా తయారు చేస్తున్నారని, పాఠశాల పిల్లల్లో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు గాను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాల "బెస్ట్ స్కూల్, ఛాంపియన్ స్కూల్" అవార్డులు పొందిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇంత మంచి స్కూల్ ను కాదని మీరు ప్రైవేట్ స్కూళ్లకు పిల్లల్ని ఎందుకు పంపిస్తున్నారని ఎంఈఓ తల్లిదండ్రులను ప్రశ్నించారు. ఇప్పటికైనా తల్లిదండ్రులు నిజం తెలుసుకొని తమ పిల్లల్ని ప్రైవేట్ స్కూళ్లకు పంపించి, డబ్బును వృధా చేసుకోవద్దని, అందుబాటులో ఉన్న ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లల్ని చదివించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, గ్రామస్తులు, పిల్లల తల్లిదండ్రులు, నాయకులు, యువకులు, పలువురు పాల్గొన్నారు.



## తాజా మాజీ వార్డ్ మెంబర్ జన్మదినం సందర్భంగా శాలువతో సత్కరించినఎమ్మెల్యేసునీతలక్ష్మారెడ్డి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 20:

మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రమైన గ్రామపంచాయతీ తాజా మాజీ వార్డు సభ్యుడు, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు, పీఎంజి యువసేన సభ్యుడు, తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అనుచరుడు పంబాల సంతోష్ జన్మదిన సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా శాలువాతో సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్,గ్రామ శాఖ అధ్యక్షుడు ముద్దగల్ల లక్ష్మీనరసయ్య, చెన్నాపూర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధిపేటలో నకిలీ డాక్టర్లపై మెడికల్ కౌన్సిల్ ప్రత్యేక దాడులు

4 ఫస్ట్ ఎయిడ్ కేంద్రాలు బస్టింగ్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :-




రాష్ట్రవ్యాప్తంగా నకిలీ వైద్యులపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ కఠినంగా వ్యవహరిస్తోంది. ఇందులో భాగంగా సిద్ధిపేటలో వైస్ చైర్మన్ డా. జి. శ్రీనివాస్, సభ్యుడు డా. కే.యు.ఎన్. విష్ణు, కో-ఆప్టెడ్ సభ్యుడు డా. విజయ్‌ల నేతృత్వంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించబడ్డాయి.ఈ తనిఖీల్లో గతంలో కాంపౌండర్లుగా పనిచేసిన వ్యక్తులు డాక్టర్ల వేషంలో ప్రజలకు ఫస్ట్ ఎయిడ్ పేరుతో చికిత్స అందిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. వారు యాంటీ బయోటిక్స్, నొప్పి నివారణ మందులు, స్టెరాయిడ్లు వంటి ఔషధాలు ఇష్టానుసారంగా రాసిపెడుతున్నట్లు వెల్లడించారు.తనిఖీల్లో నకిలీ వైద్యులుగా గుర్తింపు పొందినవారిలో :- ప్రసాద్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ %-% ప్రసాద్ (గాంధీనగర్),భార్గవి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ %-% మురళి (ఇందిరానగర్),సాత్విక ఫస్ట్ ఎయిడ్ సెంటర్ %-% నాగరాజు,రాజరాజేశ్వరి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ %-% సుధాకర్ రెడ్డి (గాంధీనగర్),వీరిలో కొంతమంది మెడికల్ డిగ్రీలు లేకుండానే వైద్యచికిత్స నిర్వహిస్తున్నట్లు నిర్ధారణ అయింది. వీరిపై ఎన్ఎంసి చట్టం 34, 54 సెక్షన్లు,టీఎస్ఎంపీఆర్ చట్టం సెక్షన్ 22,బిఎన్ఎస్ చట్టం 318, 319 సెక్షన్ల కింద కేసులు నమోదు చేయనున్నట్లు సమాచారం.ఇక జిల్లాలోని మరో 20 ఆసుపత్రులపై కూడా తనిఖీలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. వాటిలో అనుమతులు లేని హాస్పిటల్స్, రిజిస్ట్రేషన్ లేకుండా సేవలందిస్తున్న డాక్టర్లు ఉన్నట్లు పేర్కొన్నారు.అసలు గుర్తింపు లేని ఆసుపత్రులు:అర్విండ్ సాయి హాస్పిటల్: జిల్లా వైద్యాధికారి అనుమతి లేకుండానే నడుస్తుండటం గుర్తించబడింది.పల్స్ న్యూరో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్: తెలంగాణ మెడికల్ కౌన్సిల్ నమోదు లేకుండా వైద్యులు సేవలందిస్తున్నట్టు తేలింది.ఈ ఆసుపత్రులపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారికి లేఖ రాయనున్నట్లు డా. కే.యు.ఎన్. విష్ణు తెలిపారు.ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. నకిలీ వైద్యులపై సమాచారం అందించాలంటే 91543 82727 నంబరుకు కాల్ చేయవచ్చని, అలాగే అసలైన రిజిస్ట్రేషన్ ఉన్న వైద్యుల వివరాలను %ట్ట్రజూం://తీవస్త్రశీఅశ్రీఱఅవ్ంఎ.ఱఅ/నశీఙ్శీతీంఘుతీఎష్ట్ర% వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చని పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ డా. వి. నరేష్ కుమార్ సూచించారు.

## భూ సమస్యలపరిష్కారమేభూభారతి రెవెన్యూ సదస్సుల లక్ష్యం.

శుక్రవారంతో ముగిసిన భూభారతి రెవెన్యూ సదస్సులు.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 20:

మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. భూ సమస్యల పరిష్కారానికై భూ భారతి రెవెన్యూ సదస్సు ఎంతగానో దోహదపడుతుందని ఆర్డీవో మహిపాల్,మండల తహసిల్దార్ కమలాద్రి, తెలిపారు. రైతులు ఇచ్చిన భూ సమస్యల ఆర్జీలను స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, గ్రామ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో అధిక ఫీజుల దోపిడిని నియంత్రించాలి.

అనుమతి లేని విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారిని సస్పెండ్ చేయాలి.
పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు.ప్రజా గొంతుక న్యూస్, (జూన్ 20)సూర్యాపేట:




రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేటు విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ లేకపోవడంతో విచ్చలవిడిగా ఫీజుల దోపిడీకి పాల్పడుతూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకువచ్చి పకడ్బందీగా అమలు చేయాలని పి.డిఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు అన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం సూర్యాపేట జిల్లా కార్యవర్గ సమావేశం పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి అధ్యక్షతన స్థానిక చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం జరిగింది.ఈ సందర్భంగా ఆయన దేశంలో విద్యా హక్కు చట్టం వచ్చి ఏళ్ళు గడుస్తున్న నిర్దిష్టంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఈ చట్టాన్ని అమలు చేయడంలో వైఫల్యం చెందారని దీనితో పేద,దళిత, బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారని అన్నారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా వెలుస్తున్నాయని వీటి పైన ఉన్నత విద్యా అధికారులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహించారని, స్థానిక సూర్యపేట జిల్లా పరిధిలో బీబీగూడెంలో ఉన్నటువంటి శ్రీ చైతన్య సీబీఎస్ఈ, నెమికల్ పరిధిలో ఉన్నటువంటి శ్రీ విధాత్రి వరల్డ్ స్కూల్, పర్మిషన్ లేదని ప్రజావాణిలో కలెక్టర్ గారి కూడా ఫిర్యాదు చేసిన డిఈఓ పట్టించుకోవడం చూస్తే జిల్లాలో కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలకు ప్రభుత్వ ఉన్నత అధికారులు ఎలా కొమ్ముగాస్తున్నారో అర్థమవుతుందని అన్నారు. అలాగే కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలలో విచ్చలవిడిగా పాఠ్య పుస్తకాలు, బెల్టు, షూ,వివిధ పేర్లతో పేరెంట్స్ వద్ద డబ్బులు దండుకుంటున్నారని అన్నారు. రాజకీయ నాయకులే విద్యాసంస్థలు నెలకొల్పడంతో చర్యలు చేపట్టే నాధుడే లేదని అన్నారు. డబ్బులు పెట్టి విద్యను కొనుగోలు చేసుకునే వారికి నాణ్యమైన విద్య లభిస్తుందని, పేదవారికి ప్రాథమిక, ఉన్నత నాణ్యమైన విద్య లభించడం లేదని, పేదలు చదువుకునే ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించకుండా , మన ఊరు- మనబడి పేరుతో కోట్లు ఖర్చు చేసిన కనీస వసతులు కల్పించకపోవడంతో ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. చంద్రరావు, డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, జిల్లా నాయకులు, ప్రవీణ్, మహేష్, నవీన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు ఉపకరణాల కోసం ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు గడువు జూన్ 27 వరకు పొడగింపు...

జిల్లా సంక్షేమ అధికారి పి.వేణుగోపాల్
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

దివ్యాంగులు ఉపకరణాల కోసం ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు గడువు జూన్ 27 వరకు పొడగించడం జరిగిందని జిల్లా సంక్షేమ అధికారి పి.వేణుగోపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాలోని దివ్యాంగుల సౌకర్యార్థం సాంకేతిక పరిజ్ఞానంతో ఆధునీకరించిన ఉపకరణాలతో పాటు సాంప్రదాయకమైన ఉపకరణాలను రాష్ట్ర ప్రభుత్వం 100 శాతం సబ్సిడీతో అర్హులైన దివ్యాంగులకు 2025-26 సంవత్సరానికి ఉచితంగా పంపిణీ చేయుటకు తెలంగాణా వికలాంగుల సహకార సంస్థ, హైదరాబాదు వారి ద్వారా అందించుటకు ఆదేశాలు జారీ చేయబడ్డాయని జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు.పెద్దపల్లి జిల్లా లోని దివ్యాంగులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు %ట్ట్రజూం:‌/‌/ంశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీఙ.ఱఅ%// అనుమ వెబ్ సైట్ నందు జూన్ 27 లోపు అన్ని ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన దివ్యాంగులకు ఉచితముగా ఉపకరణాలు పంపిణి చేయడం జరుగుతుందని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 21 జూన్ 2025

# యోగా బూట్ క్యాంప్ విజయవంతం

ప్రజా గొంతుక న్యూస్ జూన్ 20/ అంతర్జాతీయ



యోగా దినోత్సవం సందర్భంగా భారత ప్రభుత్వం, కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు కోల్ ఇండియా అనుబంధ బొగ్గు సంస్థల ఆధ్వర్యంలో జూన్ 14 నుండి 20 వరకు కొత్తగూడెం ఏరియాలోని అన్ని గనులు, విభాగాలలో యోగా బూట్ క్యాంపులు నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమాలలో భాగంగా ఈరోజు, జూన్ 20, 2025న కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయ సిబ్బంది కోసం ఒక ప్రత్యేక యోగా బూట్ క్యాంప్ నిర్వహించారు.ఈ యోగా శిక్షణ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉద్యోగుల ఆరోగ్య శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఈ శిక్షణా శిబిరాలను రూపొందించినట్లు తెలిపారు. యోగా శారీరక, మానసిక ప్రశాంతతను, దృఢత్వాన్ని పెంపొందించడంలో సహాయపడుతుందని, ఉద్యోగుల శ్రేయస్సును మెరుగుపరచి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడమే సంస్థ ప్రధాన లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. ఉద్యోగులందరూ యోగా ప్రాముఖ్యతను తెలుసుకొని, రోజువారీ కార్యకలాపాలలో కొంత సమయాన్ని యోగాకు కేటాయించి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఉద్యోగులకు సూచించారు."యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాక, మానసిక స్థిరత్వాన్ని కలిగించే సాధనం. ఇది ఉద్యోగుల్లో ఒత్తిడిని తగ్గించి, ఏకాగ్రతను పెంపొందించి, పనితీరును మెరుగుపరుస్తుంది" అని షాలేం రాజు అన్నారు., జూన్ 21, 2025న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని కొత్తగూడెం ఏరియాలోని అన్ని గనులు, విభాగాలలో నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలకు ఉద్యోగులందరూ తప్పక హాజరై విజయవంతం చేయాలని కోరారు. అలాగే, జి.ఎం. కార్యాలయంలో ఉదయం 8:00 గంటల నుండి యోగా కార్యక్రమం ఉంటుందని, జి.ఎం. కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు, అధికారులు, కాంట్రాక్ట్ కార్మికులు ఈ కార్యక్రమానికి హాజరై అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జి.ఎం.తో పాటు జి.ఎం. ఆఫీస్ పిట్ సెక్రటరీలు ఏఐటీయూసీ యూనియన్ కే. సౌజన్య, ఐఎన్టీయూసీ యూనియన్ సిహెచ్. సాగర్, ఎస్.ఓ.టు జి.ఎం. జి.వి. కోటిరెడ్డి, పద్మావతి ఖని ఏజెంట్ బి. రవీందర్, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, డీజీఎం (పర్సనల్) గామలపాటి వెంకట మోహన్ రావు, డీజీఎం (ఐఈడి) ఎన్. యోహాను, వివిధ విభాగాల అధిపతులు టి. సత్యనారాయణ, బి. మాధవ్, డివైపీఎం హరీష్ గోవర్ధన్, సీనియర్ పీఓలు మజ్జి మురళి, ఎండి. మతీన్ హుస్సేన్, అధికారులు రాధా నాగభూషణం, వి. మణి, ఉమామహేశ్వరి ఇతర ఉద్యోగులు, అధికారులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యాన్ని గాలికొదిలేసిన ప్రభుత్వం : మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతా సురేష్

ప్రత్యక్ష ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ ప్రతినిధి / రమాపతి రావు





జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని పలు వార్డులు సందర్శించిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకెసిఆర్ పాలనలో సంక్షేమం అభివృద్ధి తో పాటు ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా పని చేస్తే, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసిందని అన్నారు. సానిటేషన్ మీద కనీసం శ్రద్ధ కూడా ఈ ప్రభుత్వానికి లేదని అన్నారు.కవితక్క కృషి వల్లే రాయికల్ గ్రామ పంచాయతీ నుండి మున్సిపాలిటీగా ఏర్పాటు అయిందని అన్నారు కవితక్క వల్ల రాయికల్ పట్టణ అభివృద్ధి చెందిందని,కల్వకుంట్ల కవితక్క నిజాంబాద్ ఎంపీగా ఉన్నప్పుడు రాయికల్ పట్టణ అభివృద్ధి కోసం మంజూరు చేసిన 25 కోట్ల రూపాయలలో ఇంకా రెండున్నర కోట్ల రూపాయల మిగిలి ఉండడంతో ఆ మిగిలిన నిధులతో పట్టణంలోని అసంపూర్తిగా ఉన్న రోడ్లు మరియు డ్రైనేజీలను పూర్తి చేయాలని అన్నారు.డ్రైనేజీ లేక వర్షాల వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, డెంగ్యూ మలేరియా వంటి సీజనల్ వ్యాధులు బాధపడుతున్నారని వెంటనే డ్రైనేజీలు రోడ్ల నిర్మాణ పనులు చేపట్టి ప్రజలను సీజనల్ వ్యాధుల నుండి కాపాడాలని అన్నారు. ఇప్పుడున్న అసమర్థత సీఎం వల్ల తెలంగాణ అభివృద్ధి కుంటుపట్టిందని అన్నారు.వారి వెంట రాయికల్ పట్టణ అధ్యక్షులు ఎలిగేటి అనిల్ కో ఆర్డినేటర్ శ్రీధర్ రెడ్డి మండల అధ్యక్షులు బర్కం మల్లేష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉదయ శ్రీ నాయకులు మహేష్ గౌడ్ తిరుపతి ప్రశాంత్ రావు రామ్ చంద్ర వినోద్ ప్రసాద్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల కలల సాకారం వైపు ఇందిరమ్మ ప్రభుత్వం పయనం

వెంగళరావు సాగర్ ప్రాజెక్టు గిరిజనులకు జీవనాధారం రైతుల సంక్షేమానికి ఇందిరమ్మ ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది
అశ్వరావుపేట నియోజకవర్గం పర్యటనలో మంత్రి పొంగులేటి ప్రజా గొంతుక జూన్ 20 అశ్వారావుపేట నియోజకవర్గం ప్రతినిధి



అశ్వారావుపేట:పేదల కలలను సాకారం చేసే దిశగా ఇందిరమ్మ ప్రభుత్వం పయనిస్తుందని రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ, మస్సమాచారం మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.శుక్రవారం అశ్వారావుపేట నియోజకవర్గం లోని చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మరియు ములకలపల్లి మండలాల్లో విస్తృతంగా పర్యటించి ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి,అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ,జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మరియు భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా చంద్రగొండ మండలం తిప్పనపల్లి గ్రామంలో 130 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా నునావత్ పార్వతి భర్త నాగేశ్వరరావు ఇందిరమ్మ,ఇంటి పనులకు మంత్రి భూమిపూజ నిర్వహించారు.అనంతరం తిప్పనపల్లి గ్రామంలో కోటి 70 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.అన్నపురెడ్డిపల్లి మండలం మర్రిగూడెం గ్రామంలో 34 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా అట్ల లక్ష్మి భర్త మోహన్ రావు ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ నిర్వహించారు.ములకలపల్లి మండలం మాదారం గ్రామంలో 24 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా పుష్పలత ఇందిరమ్మ ఇంటి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ పర్యటనలో భాగంగా మొత్తం ఐదు హై లెవెల్ బ్రిడ్జి పనులు చంద్రుగొండ మండలం సీతాయి గూడెం రెండు కి.మీ వద్ద 3.20 కోట్లు,అన్నపురెడ్డిపల్లి మండలం కంపగూడెం గ్రామం కిలోమీటరు వద్ద 3.25 కోట్లు,ములకలపల్లి మండలం చింతలపాడు మూడు కిలోమీటర్లు వద్ద 2.10 కోట్లు మరియు ములకలపల్లి మండలం పాతూరు గ్రామం అర కిలోమీటరు వద్ద 1.60 కోట్ల వ్యయంతో చేపట్టనున్న హై లెవెల్ బ్రిడ్జ్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.రాష్ట్రంలో ప్రతి పేదవాడి సొంతింటి కల సహకారం చేసేందుకు గాను మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లను మంజూరు చేశామన్నారు.దీనిలో భాగంగా అశ్వారావుపేట నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయగా ఈ గిరిజన ప్రాంతానికి 1000 అదనపు ఇందిరమ్మ ఇండ్లను కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు.తిప్పనపల్లి గ్రామంలో 130 ఇండ్లు మంజూరు అయ్యాయని అందులో 75 పైగా ఇళ్ల నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతుందని,మిగిలిన ఇండ్ల నిర్మాణం కూడా వేగవంతంగా చేపట్టాలని లబ్ధిదారులను మంత్రి కోరారు.రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కూడా త్వరలో ప్రారంభించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు దశలవారీగా ప్రతి సోమవారం నిధులను విడుదల చేయడం జరుగుతుందన్నారు.రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో 17 వేల కోట్లు రుణమాఫీ చేయగా,ప్రస్తుత ప్రభుత్వం 10 నెలల్లోనే 21 వేల కోట్ల రూపాయలను రైతులకు మాఫీ చేసిందన్నారు.రైతు భరోసా పథకం కింద ఇటీవల తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేసినట్లు మంత్రి చెప్పారు.పేదల సంక్షేమానికై ఉచిత విద్యుత్,500 కే గ్యాస్,ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలతో పేదల సంక్షేమానికి పెద్దపీట ఈ ఇందిరమ్మ ప్రభుత్వం వేస్తుందని అన్నారు.చంద్రుగొండ మండలంలోని వెంగళరావు సాగర్ ప్రాజెక్టు పునరుద్ధరణకు 33 కోట్లు మంజూరు చేసినట్లు ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు.అశ్వారావుపేట నియోజకవర్గ పర్యటనలో భాగంగా మంత్రి వెంగళరావు సాగర్ ప్రాజెక్ట్ పునర్నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ప్రాజెక్టు మరమ్మత్తులు,సర్కులర్ బీచ్ నిర్మాణం తదితర పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.2019 వరదల్లో తీవ్రంగా దెబ్బతిన్న ఈ ప్రాజెక్టు సమస్యను గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు.ఈ ప్రాంత రైతులకు వెంగళరావు సాగర్ ప్రాజెక్టు జీవనాధారం అని అన్నారు.గత ప్రభుత్వానికి ఈ గిరిజన ప్రాంతం ఇందులోని పంట పొలాలు కనిపించలేదని,పెద్ద పెద్ద ప్రాజెక్టులు వైపే చూసింది కానీ,కనీసం ఆలోచన లేకుండా వెంగళరావు ప్రాజెక్ట్ మరమ్మతులకు నిధులు ఇవ్వలేదని అన్నారు.ప్రస్తుత ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మరియు స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ కృషితో ఈ ప్రాజెక్టుకు జీవం పోసే ప్రయత్నం జరుగుతుందన్నారు.ఒక్క ఎకరం కూడా ఎండిపోకుండా చిట్ట చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ప్రాజెక్టులకు గౌరవం ఇవ్వని వారి పాలనతో పోలిస్తే ప్రజల ఆశయాలకు అనుగుణంగా వారి ఆశయాలను నెరవేర్చే విధంగా ఈ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని మంత్రి చెప్పారు.ఈ పర్యటనలో హౌసింగ్ పిడి శంకర్,పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు,ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వరరావు మరియు జిల్లా అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## భవిత సెంటర్ లను సమర్థవంతంగా నిర్వహించిలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జూలై చివరి నాటికి భవిత సెంటర్ లలో మౌలిక సదుపాయాల కల్పన పూర్తి
భవిత సెంటర్ లో కనీసం 15 మంది దివ్యాంగ పిల్లలు ఉండాలి ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



దివ్యాంగ విద్యార్థులు చదువుకునే భవిత సెంటర్లను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష భవిత సెంటర్ నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రతి భవిత సెంటర్లో అందుబాటులో ఉన్న విద్యార్థుల సంఖ్య, వసతులు, చేయాల్సిన మరమ్మత్తులు , తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, దివ్యాంగులైన పిల్లలకు బోధన అందించే భవిత సెంటర్ లలో అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టి జూలై చివరి నాటికి పూర్తి చేయాలని అన్నారు. భవిత సెంటర్ లలో విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా ఉందని, ప్రతి కేంద్రం దగ్గర విద్యార్థుల సంఖ్య పెరగాలని, అవసరమైతే విద్యార్థుల రవాణా కోసం ఆటో ఏర్పాటుకు నిధులు కూడా మంజూరు చేస్తామని, ప్రతి భవిత కేంద్రంలో 15 కంటే తక్కువ ఉండటానికి వీలు లేదని అన్నారు. ప్రతి సెంటర్ ను 5 నుంచి 10 లక్షలు ఖర్చుచేసి బాగు చేస్తున్నామని, భవిత సెంటర్ కు వచ్చే దివ్యాంగులైన పిల్లలలో స్పష్టమైన మార్పు కనిపించాలని, వినూత్న పద్ధతిలో దివ్యాంగ పిల్లలకు అర్థమయ్యేలా బోధన చేయాలని అన్నారు. ప్రతిరోజు భవిత సెంటర్ లలో విద్యార్థుల ఆఖరి శాతం, ఎటువంటి ఆక్టివిటీస్ చేస్తున్నారో వివరిస్తూ వాట్సాప్ గ్రూప్ లో పోస్ట్ చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయకపోతే ఉద్యమిస్తాం.

డివైఎఫ్ఐ హుజూర్ నగర్ పట్టణ కమిటీ డిమాండ్. ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్




సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని అన్ని ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలకు లోబడి పనిచేయాలని డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక విద్యా సంస్థల యాజమాన్యాలకు వినతిపత్రం అందజేశారు. అర్హత కలిగిన ఉపాధ్యాయులను నియమించాలని, ఫిట్నెస్ కలిగిన బస్సులను మాత్రమే నడిపించాలని, అగ్ని ప్రమాదాలు కాకుండా సేఫ్టీ మెజెర్మెంట్స్ ఏర్పాటు చేసుకోవాలని, స్కూల్ యూనిఫామ్స్,షూస్,టై,ఐడి కార్డు పేరుతో చేసే అడ్డగోలు దందా మరియు అడ్మిషన్ ఫీజుల రూపంలో వేల రూపాయల అక్రమ వసూళ్ళను నిలిపివేయాలని ప్రైవేట్, కార్పొరేట్, పాఠశాలలో విద్యా హక్కు చట్టాన్ని అమలు చేసి ఈ ప్రాంతాల్లో ఉన్న పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు 25 శాతం ఉచితంగా విద్యను అందించాలని వినతిపత్రం ద్వారా డిమాండ్ చేశారు. అధిక ఫీజుల దందాని అపకపోతే డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు ఇందిరాల నరేష్, కార్యదర్శి మీసాల వీరబాబు సభ్యులు రామాల అనిల్, నక్కిన బోయిన శంకర్, గోపి, రాము, జడ రవి,సాయి తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# అట్టా హసంగా ప్రెస్ క్లబ్ పరిచయ వేదిక.

అంగరంగ వైభవంగా జానపద గేయాల మధ్యన.. సన్మానాలు,సత్కారాలు. అతిథులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందజేసిన నూతన ప్రెస్ క్లబ్ కమిటీ.ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా జర్నలిస్టులు పనిచేయా ల్సిన బాధ్యత ఉందన్న ఎంపీడీవో సిలార్ సాహెబ్.జర్నలిస్టు వృత్తి కత్తి మీద సాము లాంటిదని కొనియాడిన ఎస్సై కూచిపూడి జగదీష్.

తిరుమలాయపాలెం. ప్రజా గొంతుక న్యూస్.

రాజకీయాలకి అతీతంగా. తిరుమలాయపాలెం మండలం. నూతన ప్రెస్ కమిటి సభ్యులు. పనిచేసి.జిల్లాలోనే మంచి పేరు తెచ్చే విధంగా ప్రెస్‌క్లబ్ కమిటీ పని చేయాలనీ.ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ అవినీతిని కళ్ళకు కట్టినట్లుగా నిరూపిస్తూ జర్నలిజంలో తమకంటూ ప్రత్యేక పాత్ర నిరూపించుకున్న జర్నలిస్టులు ఒక ప్రెస్ క్లబ్ ను ఏర్పాటు చేసుకువడం సంతోషకరం అని. ఎంపీడీవో శిలర్ సాహెబ్, ఎస్సై కూచిపూడి జగదీష్, అన్నారు,తిరుమలాయపాలెం మండలం కేశవపురం క్రాస్ రోడ్ లోని అనుష గార్డెన్స్ లో ఇటీవల ఎన్నికైన నూతన ప్రెస్ క్లబ్ కమిటీ పరిచయ వేదిక మండల ప్రెస్ క్లబ్ ప్రధాన అధ్యక్షుడు పసలాది సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అధ్యక్షుడు పసలాది సత్యనారాయణ. ఈ సమావేశానికి,ప్రభుత్వ అధికారులను, ప్రజా ప్రతినిధులను సాధారంగా వేదికపై ఆహ్వానించారు.. విశిష్ట అతిథుల మధ్య జరిగిన ఈ కార్యక్రమనికి.మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిలార్ సాహెబ్,ఎస్సై కూచిపూడి జగదీష్, వ్యవసాయ అధికారి నా రెడ్డి సీతారామరెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా.మండల వ్యవసాయ అధికారి నా రెడ్డి సీతారామరెడ్డి ప్రసంగిస్తూ..జర్నలిస్టులు సమస్య పరిష్కారానికి ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి పని చేయడమే కాకుండా, జర్నలిస్టులందరు ఒక సమూహంగా ఏర్పడటం ఎంతో సంతోషదాయకమన్నారు.అనంతరం ఆయన నూతనంగా ఎన్నుకోబడిన ప్రెస్ క్లబ్ కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిలార్ సాహెబ్ మాట్లాడుతూ..ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా జర్నలిస్ట లు పనిచేయా ల్సిన బాధ్యత ఉందన్నారు. నిజాన్ని నిర్భయంగా వెలికి తీసే జర్న లిస్టులకు ఎప్పుడు తమ మద్దతు ఉంటుందని ఆయన అన్నారు. అనంతరం ఆయన ప్రెస్ క్లబ్ కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎస్సై కూచిపూడి జగదీష్ మాట్లాడుతూ..జర్నలిస్టు వృత్తి కత్తి మీద సాము లాంటిది అని జర్నలిస్టు బాధ్యతతో పనిచేస్తేనే నిజాలు బయటకు వస్తాయని ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా జర్నలిస్టు పనిచేస్తారని ప్రతినిత్యం ప్రజా సమస్యలపై సృజనాత్మక స్టోరీలను అందిస్తూ మరుగున పడ్డ నిజాలను బయటకు తీయడం అది ఒక జర్నలిస్టుకే సాధ్యమని ఆయన కొనియాడారు. అనంతరం వివిధ పార్టీ నాయకులు మాట్లాడుతూ..ప్రతి జర్నలిస్టు తన ఉద్యోగాన్ని తన బాధ్యతలను సక్రమంగా నిర్వహించితే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని జర్నలిస్టుల సమస్యలపై ఎప్పుడు పోరాటం చేస్తూనే ఉండాలన్నారు. ఈ ప్రెస్ క్లబ్ పరిచయ వేదిక మండలంలోని ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, విశిష్ట అతిథులు, జానపద గేయాల మధ్యన అంగరంగ వైభవంగా జరిగింది.ఈ సమావేశంలో,ఏపీవో సూర్యనారాయణ. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్. మాజీ ఎంపీపీ బోడ మంజులాల్ నాయక్. కొప్పుల అశోక్. బి.ఆర్.ఎస్ మండల నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి. సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శీను సిపిఐ ఎంఎల్ మసులైన్ ప్రజాపంతా డివిజన్ నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు కొండబాల కరుణాకర్, మదర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ యండి సయ్యద్ ఇమామ్, మార్కెట్ కమిటీ సభ్యులు, జడలు నాగేశ్వరరావు, పాలే యోజన ఆత్మ కమిటీ సభ్యులు ఉప్పునూతల నాగేశ్వరరావు, సర్పంచుల సంఘం మాజీ. అధ్యక్షులు మాజీ సర్పంచుల. ఆలస్యం నాగేశ్వరరావు, భాగ్యలక్ష్మి కాటన్ మిల్ మేనేజర్ కృష్ణమూర్తి, బిఆర్ఎస్ మండల నాయకులు. బానోతు రవి, మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు











# రైతులకు రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేయండి,

మంత్రి తుమ్మలకు విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్,ప్రతి రైతుకు రైతు భరోసా అందించే వరకు అండగా ఉంటా.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరువు జూన్ 20,

వ్యవసాయాన్ని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా నిధులు పటాన్చెరు నియోజకవర్గంలోని రైతులకు జమ కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. తక్షణమే నిధులు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మూడు రోజుల క్రితం రాష్ట్రవ్యాప్తంగా రైతులందరికీ రైతు భరోసా నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు ప్రకటించిన నేపథ్యంలో. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని 27,120 మంది రైతులకు నిధులు జమ కాలేదన్న విషయం తెలియడంతో. గురువారం ఉదయం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి ఫోన్ చేసి. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియజేశారు.. రైతు భరోసా నిధులు జమ కాకపోవడంతో వ్యవసాయ పనులు ప్రారంభించడం కష్టతరంగా మారిందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఐదు మండలాలు ఉండగా. కేవలం గుమ్మడిదల మండల రైతులకు మాత్రమే నిధులు జమ అయ్యాయని తెలిపారు. మిగిలిన రామచంద్రపురం, అమీన్పూర్, పటాన్చెరు, జిన్నారం మండలాల పరిధిలోని 27,120 మంది రైతులు 43,302 ఎకరాల్లో వ్యవసాయం సాగు చేస్తున్నారని. వీరందరికీ తొలి విడత రైతు భరోసా ద్వారా 12 కోట్ల 99 లక్షల రూపాయలు నిధులు విడుదల కావలసి ఉందని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల. అతి త్వరలో రైతులందరికీ రైతు భరోసా నిధులు అందజేస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.ఈ అంశంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా అందించే వరకు తాను అండగా ఉంటానని పటాన్చెరు రైతాంగానికి ఎమ్మెల్యే జిఎంఆర్ హామీ ఇచ్చారు.



GUDEM MAHIPAL REDDY
M.L.A
Patancheru Assembly Constituency-40
SangaReddy District, TELANGANA STATE

CAMP OFFICE :
H.No. 6-3, RAM MANDIR ROAD.
PATANCHERU, SANGAREDDY DIST.,
TELANGANA STATE.
Cell : 9849699916, 9000499916
9948699916, 9441881230

తేదీ:19.06.2025

శ్రీయుత గౌరవనీయులైన వ్యవసాయ శాఖా మంత్రివర్యులు , తెలంగాణ రాష్ట్రము, హైదరాబాద్ గారికి నమస్కారములు.

ఆర్యా,

విషయం: పటాన్చెరు అసెంబ్లీ నియోజికవర్గములోని రైతులకు "రైతు భరోసా " నిధులు జమచేయించుటకై వినతి - గురించి.

తమరితో సవినయంగా మనవిచేయునది ఏమనగా మన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయుచున్న" రైతు భరోసా " / పెట్టుబడి సహాయం పటాన్చెరు నియోజికవర్గ పరిధిలోని నాలుగు మండలాలలోని అనగా పటాన్చెరు, జిన్నారం , అమీనుపూర్ మరియు రామచంద్రపురం మండలంలోని రైతుల ఖాతాలలో జమకావడము లేదు, కేవలము పటాన్చెరు నియోజికవర్గములోని గుమ్మడిదల మండలములో మాత్రమే జమ అయినట్లు తెలిసింది.

| | |
|---|---|
| జమకాని రైతుల సంఖ్య: | 27120 |
| రావలసిన మొత్తం : | 12.99 కోట్లు |
| విస్తీర్ణం: | 42,302 ఎకరాలు |

తమరితో సవినయంగా మనవిచేయునది ఏమనగా రైతులు భూములు సాగు చేస్తున్నప్పటికీ పైన తెలిపిన నాలుగు మండలములని రైతుల ఖాతాలలో "రైతు భరోసా ' నిధులు జమకావడములేదని ఆందోళన చెందుచున్నారు. కావున దయచేసి పైన తెలిపిన "రైతు భరోసా నిధులను " రైతుల ఖాతాలలో జమచేసేవిధంగా సంభందిత అధికారులకు తగు ఆదేశాలు ఇవ్వవలసినది కోరుచున్నాను.

Thanking you,

Yours Sincerely,
G. MAHIPAL REDDY
MLA

# ఆగస్టు 15 నాటికి భూ భారతి దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్కరించాలి...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం




ఆగస్టు 15 నాటికి భూ భారతి దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు, శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష భూ భారతి చట్టం అమలు పై అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, భూ భారతి చట్టం క్రింద జిల్లాలోని రెవెన్యూ గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో మొత్తం మీద దాదాపు 15 వేల వరకు వివిధ భూ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని, వీటిలో సాధా బైనామా దరఖాస్తులను పక్కన పెడితే 10 వేల దరఖాస్తులు ఉంటాయని, రాబోయే 45 రోజుల వ్యవధిలో వీటిని పరిష్కరించేలా కార్యచరణ అమలు చేయాలని అన్నారు. ప్రతి దరఖాస్తు పరిష్కారానికి మండలంలో తహసిల్దార్ బాధ్యత వహించాలని, ఏం దరఖాస్తు కూడా నోటిస్ లేకుండా పరిష్కరించవద్దని, ప్రోసిడ్యూరల్ ల్యాప్స్ చేయవద్దని అన్నారు. అధికారులు మానవతా దృక్పథంతో పని చేయాలని, అనవసరంగా దరఖాస్తులను తిరస్కరించవద్దని, భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వీలైనంతగా వరకు దరఖాస్తు పరిష్కారానికి మెగ్గు చూపాలని అన్నారు.ప్రతి మండలంలో పెండింగ్ ఉన్న భూ భారతి దరఖాస్తుల సంఖ్య ఆధారంగా జూన్ 23 నుంచి ఆగస్టు 14 వరకు రోజుకు ఎన్ని పరిష్కారం కావాలి, ఎన్ని బృందాలనం ఏర్పాటు చేసుకోవాలో ప్లాన్ చేసుకోని, అందుకు అనుగుణంగా బాధ్యతలను సిబ్బంది కేటాయించాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులకు మనం పరిష్కారం చూపలేని పక్షంలో దానికి గల కారణాలను తెలియజేస్తూ స్పష్టంగా జవాబు రాయాలని, దరఖాస్తుదారుని కార్యాలయాల చుట్టూ తిప్పుకునే ధోరణి ఉండవద్దని అన్నారు. ప్రతి మండలంలో తిరస్కరించిన దరఖాస్తులు వాటికి గల కారణాలను తెలియజేస్తూ ఎక్సెల్ షీట్ తయారు చేయాలని అన్నారు.ప్రభుత్వ భూముల ఆక్రమణలు జర్గకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం మండలాల వారీగా భూ భారతి చట్టం దరఖాస్తుల పరిష్కారానికి అనుసరించే కార్యచరణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, ఎ ఓ శ్రీనివాస్ , సి సెక్షన్ సూపర్డెంట్ ప్రకాష్ తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# థీమ్ పార్క్ నిర్మాణానికి కార్పొరేటర్ చొరవ,


ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం జూన్ 20,

రామచంద్రపురం డివిజన్ లో ఉన్న కాకతీయ నగర్ కాలనీ లో ఉన్న సొసైటీ కార్యాలయం ఆవరణంలో ఉన్న ఖాళీస్థలంలో థీమ్ పార్క్ గా నిర్మించడానికి ఈరోజు హెచ్ఎండిఏ అధికారులతో కలిసి మరియు స్థానిక కాలనీ అధ్యక్షులు అమృత్ సాగర్ మరియు వారి కార్యవర్గ సభ్యులు స్థలపరిశీలన చేసిన జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు,రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ .అలాగే త్వరలోనే హెచ్ఎండిఏ డిపార్ట్మెంట్ ద్వారా నిధులు మంజూరు అయ్యాయి అని త్వరలోనే థీమ్ పార్క్ నిర్మిస్తాం అని కాలనీ వాసులకు హామీ ఇచ్చిన కార్పొరేటర్ గారు.వారితో కాలనీ వాసులు నరేంద్ర బాబు,ప్రతాప్ రెడ్డి,రవితేజ,జిలానీ,వెంకట్ రావు,కృష్ణ రెడ్డి,ఎస్ఎం రవి,రావు రమేష్,ఉమా శంకర్,పాండు రంగం,మనయ్య,ప్రవీణ్,సలాం,మునీందర్,రమేష్,సత్యం తదితరులు.



# రైతు నేస్తం "మద్దుల ప్రశాంత్"

– సొంత ఖర్చుతో మొరం పోయించి దారి ఏర్పాటు – వాన కాలంలో అన్నదాతకు ఇబ్బంది కాకుండా చొరవ
– తమ పొలాలకు ఎరువులు, ఇతర సామగ్రి తీసుకెళ్లేందుకు దారి సుగమం ప్రజా గొంతుక న్యూస్/ రాజు యాదవ్



ప్రస్తుత మార్కెట్ మాయాజాలంలో అందరికంటే ఎక్కువ రైతు ఇబ్బందుల పాలవుతున్నాడని అందరికీ తెలుసు. అన్నదాతకు అండగా ఉండాలని అందరూ అంటుంటారు కానీ, ఆచరణలో తాము చేయగలిగిన పని చేయదానికి మాత్రం వెనుకాడుతుంటారు. అయితే, ఓ యువ నేత మాత్రం కర్షకుడికి అండగా నిలిచేందుకు మాటల్లో చెప్పడం కాకుండా చేతల్లో చేసి చూపించే ప్రయత్నం చేశారు. ఇంతకీ సదరు యువ లీడర్ ఎవరంటే.. వీణవంక మండలం లస్మక్క పల్లి గ్రామ నేత మద్దుల ప్రశాంత్ పటేల్.వీణవంక మండల పరిధిలోని లస్మక్క పల్లి గ్రామం నుండి మామిడి తోటకు వెళ్లే రహదారి తో పాటు ఆ మార్గంలో ఉన్న పొలాలకు ప్రతినిత్యం రైతులు వెళుతూ ఉంటారు. ఈ వర్షాకాలంలో ఆ రహదారి బురద మయంగా మారి ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడతాయని.. ముందు చూపుతో ప్రశాంత్ తన సొంత ఖర్చులతో దాదాపు 150ట్రిప్పుల మొరం పోయించి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు తన వంతు సహాయంగా రహదారి ఏర్పాటు చేయాలని సంకల్పంతో.. ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు రైతులు ప్రశాంత్ సేవా దృక్పథాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు దాసరపు లక్ష్మణ్ వెంకట్ రెడ్డి, సమ్మిరెడ్డి, కోమల్ రెడ్డి, సంపత్, రాజిరెడ్డి, కుమార్ కొండల్ రెడ్డి గ్రామ రైతులు పాల్గొన్నారు. కాగా, "ఉన్న ఊరుకి సేవ చేస్తే.. కన్నతల్లికి సేవ చేసినట్టుగా భావించాలని, యువ నాయకుడు ప్రశాంత్ పటేల్ తన శక్తి మేరకు.. గ్రామ సర్వతోముఖాభివృద్ధికి తనవంతు ప్రయత్నము ఎల్లవేళలా చేస్తుండడం పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి, నాయకుడు కొమ్మిడి రాకేష్ రెడ్డి సహాయ సహకారాలు.. అండదండలతో.. ప్రజాసేవలో తాను మరింత ముందుకు వెళ్లే ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా ప్రశాంత్ పటేల్ వెల్లడించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకాన్ని పెంచండి..

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్.,
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం









ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు సత్వరమే స్పందించాలని, పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకాన్ని పెంచే విధంగా విధులు నిర్వర్తించాలని రామగుండం పోలీస్ కమిషనర్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పోలీస్ అధికారులు మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు,ప్రధాన రోడ్డు మార్గంలో రోడ్డు ప్రమాదాల నివారణ కై రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో హెచ్చరిక సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని, కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ సబ్ ఇన్స్ స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..నేర పరిశోధన దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలి నిందితులకు తప్పనిసరిగా శిక్షపడేందుకు ఈ- సాక్ష్య యాప్ ద్వారా విచారణ, దర్యాప్తు సమయంలో లభించిన భౌతిక సాక్షాలు ను ఫోటోగ్రఫీ వీడియోగ్రఫీ ద్వారా సేకరించి సాంకేతిక పరిజ్ఞానంతో ఈ సాక్ష్యం లో అప్లోడ్ చేయడం ద్వారా భవిష్యత్తులో ఇలాంటి అవకతవకలు ఇబ్బంది జరగకుండా నిందితులకు శిక్ష పడే అవకాశం ఉంటుందని తెలిపారు. పోలీస్ స్టేషన్ కు అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి. ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు. నీజాయితీ తో పనిచేయాలని, పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ట లకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ తెలిపారు.చివరగా పోలీస్ కమిషనర్ చేతులమీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ తనీఖీలో పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్, ఏసీపీ జి. కృష్ణ, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ శ్రవణ్ కుమార్, సర్కిల్ ఎస్ఐ లు, సిసి హరీష్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా మరుగుదొడ్లను శుభ్రపరిచినపారిశుద్ధ కార్మికులు

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల



100 రోజులలో భాగంగా కోరుట్ల పట్టణం లోని ఏకీన్సూర్ దగ్గర గల టాయిలెట్ ను శుభ్రపరిచారు..దీనిలో భాగంగా మున్సిపాలిటీలో విధులు నిర్వహించే ఆటో డ్రైవర్లు తమ రోజూ వారి విధులు ముగిసిన తరువాత 100 రోజుల క్యాంపెయిన్ లో భాగంగా కోరుట్ల పట్టణంలోని ఏకీన్సూర్ బస్టాండ్ వద్దన్న పబ్లిక్ టాయిలెట్ వద్దకు వెళ్లి దానిని స్వయంగా శుభ్ర పరచి బహిరంగ మలమూత్ర విసర్జన (ఓ.యు/ ఓ. డి)నిషేధించాలి పబ్లిక్ టాయిలెట్ ఉపయోగించాలి అని నినాదాలు చేశారు.అంతే కాకుండా ఈ క్యాంపియన్ భాగంగా కోరుట్ల పట్టణంలోని ప్రజలు మరియు పరిసర ప్రాంతాల నుంచి కోరుట్ల పట్టణానికి వచ్చేటటువంటి ప్రజలు పట్టణంలోని పబ్లిక్ టాయిలెట్లను ఉపయోగించుకుని కోరుట్ల పట్టణాన్ని బహిరంగ మలమూత్ర విసర్జన లేని పట్టణంగా మార్చడం కొరకు సహకరించాలని కోరారు .ఈ కార్యక్రమం లో శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ , ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మహేష్ మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# కనగర్తి జడ్పీహెచ్ఎస్ పాఠశాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన...

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

ఓదెల మండలం కనగర్తి జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో దాస్ సేవా సమితి స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్ సీఈవో మల్క యశస్వి ఆధ్వర్యంలో సుమారు ఎనిమిది లక్షల రూపాయలు తో పాఠశాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలోనీ వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించేలా కార్యక్రమాలు చేస్తామని చెప్పారు. ఇప్పటికే పెద్దపల్లి నియోజకవర్గంలోని వివిధ పాఠశాలల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నవి ఈ కార్యక్రమంలో ఓదెల మండలం ఎంఈఓ రమేష్ పాఠశాల అధ్యాపకులు మరియు టీం యశస్వి మల్క,దాస్ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# నిరంతర శ్రామికుడు కుమ్మరి స్వామి

మండలంలో నూతన దేవాలయాల నిర్మాణాలకు విరాళాలు అందించడం ప్రతి పుట్టినరోజుకు తన అభిమానులు రక్తదానం చేసి ఎంతోమందికి ప్రాణదాతలుగా నిలువడం జన్మ జన్మల స్వామి చేసుకున్న పుణ్యఫలం మట్టి గణపతుల ప్రదాతగా తెలంగాణ రాష్ట్రానికి ప్రచారం చేసిన గొప్ప ఘనత స్వామిదే రాజకీయ రంగంలో ఇప్పుడిప్పుడే ఎదుగుతూ నేటి శాసనసభ సభ్యుల గెలుపులో కీలక పాత్ర పోషించినారు 2003 పదవ తరగతి మిత్రులు, కుటుంబ సభ్యులు,రాజకీయ ముఖ్య నాయకుల సమక్షంలో ఘనంగా స్వామి జన్మదిన వేడుకలుకుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని చాపల గూడెం గ్రామ కుమ్మరి కుండల తయారీ దాతలు జంగమ్మ మల్కయ్య పుణ్య దంపతుల కుమారుడు,మట్టి గణపతుల ప్రదాత, నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఉండే కుమ్మరి స్వామి జన్మదిన వేడుకలు తన పాంహౌజ్ లో అభిమానులు,కుటుంబ సభ్యులు, రాజకీయ ముఖ్య నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించినారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,సోసైటీ చైర్మన్ మొగులయ్య, మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు,బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్,స్థానిక మాజీ ఎంపీటీసీ ఆనందం పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతనం నుంచే కష్టసుఖాలను అనుభవించుకుంటూ మారుమూల గ్రామం చాపలగూడెంలో నివసిస్తూ తన యొక్క కులవృత్తిని నమ్ముకొని పర్యావరణ కాలుష్యాన్ని నిర్మూలించే విధంగా మట్టి గణపతులను గ్రామ, మండల, జిల్లా,రాష్ట్రస్థాయిలో ఉచితంగా అందించడమే కాకుండా వివిధ స్థాయి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించారని కొనియాడారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా యువకులు రక్తదానం చేయడం ఎంతో మందికి ప్రాణదాతలుగా నిలువడం స్వామి తల్లిదండ్రులు చేసుకున్న జన్మ జన్మల పుణ్యఫలమని పేర్కొన్నారు.రక్తదానం చేసిన వ్యక్తులకు ప్రయాణాలలో ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా ఎల్మెంట్లు అందజేశారు.అదేవిధంగా బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలుస్తూ పారిశ్రామికంగా ఎదిగి రియల్ ఎస్టేట్లో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానం సంపాదించారని అన్నారు. కుమ్మరి స్వామి అంటే ఒక వ్యక్తి కాదు ఒక మహోన్నతమైన శక్తి అని పేర్కొన్నారు. ప్రజా సేవలో ముందుండి సేవా బాలు అలవార్చుకోవడం గొప్ప విషయం అన్నారు. పరిగి నియోజకవర్గంలో ఏ గ్రామంలో నూతన దేవాలయల నిర్మాణాలకు విరాళాలు అందించడం గర్వించదగ్గ విషయం అన్నారు.కుమ్మరి స్వామి అందరి మన్ననలు పొంది అందరికీ తెలిసే విధంగా ఎదగడం శుభ పరిణామమని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఎంతోమంది క్రీడాకారులకు చేదోడువాదోడుగా ఉంటూ తన వంతు ఆర్థిక సాయం అందించడం, యువతకు మార్గదర్శకంగా ఉంటూ కలుపుకుపోయే మనస్తత్వం స్నేహానికి మారుపేరు స్వామి అని అన్నారు.చాపల గూడెం నుంచి తన పాంహౌజ్ వరకు 10 వేల మందితో కార్లు, బైకులతో భారీగా ర్యాలీ నిర్వహించడం ఇంతవరకు మండలంలో ఎ యువకుని పుట్టినరోజు వేడుకలు నిర్వహించలేరని కొనియాడారు.ఆయన జన్మదిన వేడుకలకు వివిధ మండలాల నుంచి పెద్ద ఎత్తున యువకులందరు రావడం అభినందనియమని అన్నారు. ఈ జన్మదిన వేడుకలలో రాష్ట్ర కుమ్మరి సంఘం ముఖ్య నాయకులు,జిల్లా నుంచి వచ్చిన పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు,యువత, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.


# మాట తప్పని, మడమ తిప్పని పార్టీ కాంగ్రెస్

## రైతన్నలకు కాంగ్రెస్ పెట్టుబడి భరోసా!




ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్న పేట మండలం వర్షాకాలం పంటల సాగు ముందు రైతుల ఖాతాల్లోకి పెట్టుబడి సాయం జమ కావడం కాంగ్రెస్ ప్రభుత్వ కృషికి నిదర్శనమని బచ్చన్నపేట టౌన్ అధ్యక్షుడు కోదూరి మహాత్మ చారి తెలిపారు. ఈ సందర్భంగా జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు మాట్లాడుతూ ఈ రైతు భరోసా నిధులు పంట విత్తనాలు, ఎరువులు, పనిముట్లు సిద్ధం చేసుకునే దశలో ఉన్న రైతులకు పెను ఊరటనిచ్చాయని వ్యాఖ్యానించారు."మాట తప్పని, మడమ తిప్పని పార్టీ కాంగ్రెస్ అన్నారు. రైతన్నలకు అవసరమైన సమయానికి పెట్టుబడి సాయం అందించిన ప్రభుత్వం మీద రైతుల్లో నమ్మకం బలపడుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వంలో ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోంది" అని అన్నారు.రైతుల సంక్షేమమే రాష్ట్ర అభివృద్ధికి బాటపెడుతుందని, రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒకొకటిగా నెరవేరుతున్నాయని తెలిపారు. ఈ ఆర్థిక సాయంతో పంటల సాగు వేగంగా ప్రారంభమవుతుందన్నారు. ఇప్పటికీ రైతు భరోసా కింద నాలుగు ఐదు ఎకరాల రైతులకు రైతు భరోసా నిధులు వారి అకౌంట్లో జమ చేయడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో రైతులకు ,పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం లో నేరుగా అందుతాయని తెలియజేశారు.

# ఓదెల ఎమ్మార్వో ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కేటీఆర్ సేన నాయకులు



ఓదెల మండల కేంద్రంలో ఇటీవల నూతనంగా వచ్చిన ఓదెల ఎమ్మార్వో ధీరజ్ కుమార్ ని వారి చాంబర్లో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షులు మీ మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చర్లపల్లి సురేష్ గౌడ్, సోషల్ మీడియా మండల కన్వీనర్ గడ్డం శ్యామ్ కుమార్,అంబాల కుమార్ ఉన్నారు.

# ఆకాష్ ఎడ్యుకేషన్ సెంటర్ సీఎంఎస్ కాలేజీ ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 20 (ప్రజాగొంతుక) : చందానగర్ డివిజన్ పరిధిలోని తారనగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆకాష్ ఎడ్యుకేషన్ సెంటర్ సీఎంఎస్ కాలేజ్ నూతన బ్రాంచ్ ను శుక్రవారం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. . ఈ కార్యక్రమంలో ఆకాష్ దక్షిణ ఆపరేషన్ హెడ్ నిశాంత్ శ్రీవత్సవ, చీఫ్ అకడమిక్ బిజినెస్ హెడ్ అమిత్ కుమార్ ఉరిటి, సిఎంఎస్ కాలేజ్ చైర్మన్ చంద్రశేఖర్ నాయకులు మారబోయిన రాజు యాదవ్, నాగరాజు, మల్లేష్ యాదవ్, విష్ణు వర్ధన్ రెడ్డి, శశాంక్, పవన్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభలను జయప్రదంచేయండి




ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం కేరళ రాష్ట్రంలోని కోజికోడ్ లో జరుగుతున్న ఎస్ఎఫ్ఐ 18వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయం ముందు స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాలు కలిగిన జెండాను ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రాజు, మణిరత్నం నాయకులు అవినాష్, గణేష్, అరవింద్, అభిరామ్, సాయి, రోషన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# నషా ముక్త్ భారత్ వారోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలి...



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జిల్లాలో నషా ముక్త్ భారత్ వారోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష నషా ముక్త్ భారత్ వారోత్సవాల పై అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.